

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
గురువారం
13-6-2024
పేజీలు 7


# మంత్రులిద్దరూ టీడీపీ అధ్యక్షులే



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. వీరిద్దరూ కూడా టీడీపీ అధ్యక్షులే కావడం చెప్పుకోదగ్గ విషయంగా ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. ఒకరు టీడీపీ అధ్యక్షులు కాగా...మరొకరు తెలుగు మహిళ అధ్యక్షురాలు. శ్రీకాకుళం జిల్లా నుంచి కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రి వర్గంలో చోటు దక్కించుకుంటే...పాయకరావు పేట నుంచి వంగలపూడి అనిత చోటు ఖాయం చేసుకున్నారు. వీరిద్దరికీ మంత్రి పోర్ట్ పోలియో కేటాయింపులు గురువారం కేటాయిస్తారు. ఉత్తరాంధ్రలోని మొత్తం ఆరు జిల్లాలకు వీరిద్దరే మంత్రులుగా ప్రమాణం చేయడంతో వీరిద్దరిపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రాధాన్యత పెరిగింది. ఈ ప్రాంత వాసులు కూడా వీరిద్దరిపైనే ఆశలు పెట్టుకున్నారు. సీనియర్ ఎమ్మెల్యేలను కాదని సీఎం చంద్రబాబు వీరిద్దరినీ ఎంపిక చేశారంటే వీరిపై ఆయన ఎంత నమ్మకం పెట్టుకున్నారో ఊహించుకోవచ్చు. రాజకీయ సమీకరణాలు...కుల ప్రాధాన్యత...పార్టీకి చేసిన సేవ... నియోజక వర్గంలో పట్టు...వాక్చాతుర్యం... విద్య...ఇలా అన్నింటినీ పరిగణనలో కి తీసుకుని మంత్రి వర్గంలో చోటు కల్పించారు. దీంతో వారిపై మరింత బాధ్యత పెరిగింది.




**మంత్రులిద్దరూ..అధ్యక్షులే**

ఉత్తరాంధ్ర నుంచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న అచ్చెన్నాయుడు టీడీపీ అధ్యక్షులైతే...వంగలపూడి అనిత టీడీపీ మహిళా విభాగ అధ్యక్షురాలు. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ రాష్ట్రంలో పార్టీని ఏక తాటిపై నడిపిస్తూ.... పార్టీ పట్ల ప్రజల్లో గౌరవం పెరిగేలా పని చేశారు. వైసీపీ ప్రభుత్వ దాడులను తిప్పికొడుతూ కార్యకర్తలకు అండగా ఉంటూ నిరంతరం పార్టీ సేవలోనే సేద తీరారు. నిత్యం పోలీసు పహారాతో ఈ ఇద్దరు నేతలూ ఇబ్బంది పడని రోజంటూ లేదు. అచ్చెన్నాయుడును అయితే అరెస్టు చేసి నానా ఇబ్బందులకు గురి చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతోనే ముందుకు సాగారు. వంగలపూడి అనిత ఇంటి వద్ద నిత్యం పోలీసు బలగాలను మిగతా 2లో

# మంత్రి వర్గంలో ఉత్తరాంధ్రకు ఉత్తి చేయే..!

## - జీర్ణించుకోలేకపోతున్న కేడర్ - 34కి 32 సీట్లొస్తే నలుగురికేనా చోటు

**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర నుంచి ఎమ్మెల్యేలుగా విజయం సాధించి మంత్రి వర్గంలో చోటు ఖాయమనుకున్న మహా మహులంతా ఉసూరుమన్నారు. తాజా రాజకీయ లెక్కల్లో భాగంగా ఎవరూ ఊహించని రీతిలో మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్నారు. మంత్రి వర్గ కూర్పుపై పూర్తి స్థాయిలో చినబాబు లోకేష్ ప్రభావం ఉన్నట్టు అంతా చెప్పుకుంటున్నారు. ఊహించిన వారందరికీ ఈ సారి చోటు లేకపోవడంతో ఆయా వర్గాలన్నీ డీలా పడ్డాయి. ఎమ్మెల్యేల ముఖ్య అనుచర గణం ఈ పదవులను చూసి తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఎన్నికల ఓటింగ్ రోజు జరిగిన ఉత్కంఠకు రెండు మూడు రెట్లు అధికంగానే ఇప్పుడు ఆయా నేతలు నిరాశతో ఉన్నట్టు అనుచర గణం చెప్పుకుంటున్నారు. టీడీపీ కంచుకోటగా పేర్గాంచిన ఉత్తరాంధ్రలో కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీలతో ఈ ప్రాంత వాసులు గెలిపించారు. ఈ గెలుపు అసామాన్యంగా రావడంతో పాత కాపులంతా మళ్లీ పదవులు తమకే వస్తాయని ఆశించారు. ప్రతీ సారీ కూడా పాత కాపులకే మంత్రి పదవులు వస్తుండడంతో ఈ సారి కూడా చంద్రబాబు తమకే మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారని ఆశ పెట్టుకున్నారు. ఆయన అనుచరులు కూడా అదే పంథాతో ప్రచారం చేసుకున్నారు. కానీ ప్రమాణ స్వీకారం రోజు మాత్రం ఆయా నేతలకు గట్టిగానే షాక్ తగిలింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 34 అసెంబ్లీ సీట్లలో టీడీపీ కూటమి 32 సీట్లను కైవసం చేసుకుంటే అందులో దాదాపు 10 మందికి పైగానే మంత్రి వర్గంలో చోటు కోసం తీవ్రంగా యత్నించారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి ఆశలు పెట్టుకున్న వారిలో నలుగురికి మాత్రమే మంత్రి పదవులు రావడం చూస్తుంటే వడపోత ఎంత కఠినంగా ఉందో ఊహించుకోవచ్చు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి అచ్చెన్నాయుడు...పార్వతీపురం జిల్లా సాలూరు నుంచి గుమ్మడి సంధ్యారాణి, విజయనగరం జిల్లా గజపతి నగరం నుంచి కొండపల్లి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా పాయకరావు పేట నుంచి ఎమ్మెల్యే వంగలపూడి అనితకు



చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు దక్కింది. విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి ఎన్నికైన సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలో ఉన్నా వారెవరికీ మంత్రి వర్గంలో స్థానం దక్కలేదు. నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు...భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మిగతా 2లో

# బాధ్యతలు స్వీకరించిన కూటమి ప్రభుత్వం

## -జిల్లా నుంచి మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ -ప్రత్యక్ష ప్రసారం చేసిన జిల్లా యంత్రాంగం



**విజయనగరం బ్యూరో, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం బుధవారం బాధ్యతలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ప్రముఖులు, కేంద్ర మంత్రులు, కేంద్ర రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో, నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రివర్గ సహచరులచేత, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించారు. గన్నవరం సమీపంలోని కేసరిపల్లిలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని, జిల్లా అంతటా మున్సిపల్, మండల కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. విజయనగరం జిల్లా నుంచి కొండపల్లి శ్రీనివాసరావు, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి గుమ్మడి సంధ్యారాణి మంత్రులుగా మిగతా 2లో

# విద్య వ్యాపారమైన వేళ!

## -ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ పేరిట భారీ దోపిడీ..! -కానరాని విద్యా హక్కు చట్టం -ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోని విద్యాశాఖ అధికారులు -నేటి నుంచి పాఠశాలల ప్రారంభం

**శ్రీకాకుళం/నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** జిల్లాలోని పాఠశాలలు నేటి నుండి ప్రారంభం కాబోతున్నాయి. కానీకొన్ని ప్రైవేటు పాఠశాలలు మాత్రం ఈనెల 1వ తేదీ నుండి పాఠశాలలు తెరిచి విద్యా బోధన కానిస్తున్నాయి. జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారం విద్యా సంస్థలు నిర్వహిస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపో వడంతో ఇదే అదనుగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దొరికిన కాడకి దోచుకునేందుకు సిద్ధమయ్యాయి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, బెల్ట్‌లు, బ్యాడ్జీలు పేరుతో సొమ్ములు మిగతా 2లో



## యూపీఎస్సీ ప్రిలిమినరీ

# పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా అధికారులతో సమీక్షించిన డి.ఆర్.వో. కె. మోహన్ కుమార్



**విశాఖపట్టణం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఈ నెల 16వ తేదీన రెండో సెషన్లలో జరిగే యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయం వహించాలని, పరీక్షను సజావుగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. మొత్తం 9,635 మంది పరీక్షకు హాజరవుతున్నారని వివరించారు. ఈ క్రమంలో అధికారులందరూ సమన్వయం వహించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని డి.ఆర్.వో. సూచించారు. ఆయా కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలన్నారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మిగతా 2లో

# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్

## ఆధార్ అనుసంధానానికి మరోసారి గడువు పొడిగించిన కేంద్రం

**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఈ రోజుల్లో అన్నింటికి ఆధార్‌ను అనుసంధానం చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఎందుకంటే మోసాలు జరుగకుండా, అక్రమాలు జరుగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. పాన్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు ఇలా ఎన్నో రకాల వాటికి ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిబంధనలు తీసుకువస్తుంది. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద రేషన్ తీసుకునే లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానించడానికి ప్రభుత్వం మూడు నెలల గడువును పొడిగించింది. 2024 సెప్టెంబర్ 30 వరకు వినియోగదారులు రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవచ్చని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. మునుపటి నోటిఫికేషన్‌లో, జూన్ 30, 2024 వరకు దీనికి సమయం ఇచ్చారు. ఫిబ్రవరి 2017లో, పిడిఎస్ కింద ప్రయోజనాలను పొందేందుకు ప్రభుత్వం రేషన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడాన్ని తప్పనిసరి చేసింది. అయితే, దాని గడువు ఇప్పటి వరకు అనేక సార్లు పొడిగించింది. నోటిఫికేషన్ ప్రకారం, నిర్ణీత గడువులోగా రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. లేదా ఆధార్ లేని లబ్ధిదారులు దాని కోసం దరఖాస్తు చేసి దాని రుజువును సమర్పించాలి. చాలా మంది పీడీఎస్ వినియోగదారులు ఇప్పటికే తమ రేషన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. అప్పటి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి డిసెంబర్ 20, 2023న లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో, ఇప్పటి వరకు 99.8 శాతం రేషన్ కార్డులు ఆధార్‌తో అనుసంధానించబడి ఉన్నాయని చెప్పారు.

**ఎలా అప్‌డేట్ చేయాలి**

రేషన్ కార్డ్ పొందడానికి మీ ఆధార్ కార్డ్ అప్‌డేట్ చేసి ఉండాలి. అందులో నమోదు మిగతా 2లో




# నిరాశలో మాజీ మంత్రి అయ్యన్న అనుచరులు



**నర్సీపట్నం అర్బన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం సీనియర్ నాయకుడు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడుకు బుధవారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి దక్కకపోవడంతో నియోజకవర్గం లోని టిడిపి శ్రేణులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. నియోజకవర్గ ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అధికార పార్టీ చేస్తున్న తప్పులను ఎత్తి చూపిస్తూ ధైర్యంగా నిలబడి పోరాటాలు చేసిన అయ్యన్నపాత్రుడుపై 17 కేసులు పైబడి పెట్టినప్పటికీ ఇంటి వద్ద కొంత స్థలం కూల్చినప్పటికీ భయపడేది బెదిరేది లేదంటూ గత ప్రభుత్వాన్ని చీల్చి చెండాడిన అయ్యన్నపాత్రుడు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నర్సీపట్నం శాసనసభ్యునిగా సుమారు 25వేల మెజార్టీతో గెలుపొందారు. తెలుగుదేశం పార్టీలో అయ్యన్నపాత్రుడు సీనియర్ నాయకుడు. గతంలో ఎన్నో సార్లు మంత్రి పదవి అధిరోహించిన అనుభవం ఉండడంతో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు తమ నాయకునికి కచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని, 1983 నుంచి వరుసగా 10 సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 7 సార్లు గెలిచిన అయ్యన్నకు మంత్రి పదవి ఖచ్చితంగా వస్తుందని అందరూ ఆశించారు. అయితే ఉమ్మడి విశాఖ జిల్లాలో అనితకు మాత్రమే మంత్రి పదవి దక్కడంతో మిగతా 2లో

# సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవంలో విశాఖ యంత్రాంగం

## -కలెక్టరేట్ మీటింగ్ హాల్ నుంచి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జిల్లాస్థాయి అధికారులు -జిల్లాలో ఏడు చోట్ల ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల ద్వారా వేడుకను వీక్షించిన ప్రజలు

**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయగా సంబంధిత క్రతువును ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ప్రజలు, అధికారులు వీక్షించారు. జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. ఆసాంతం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మిగతా 2లో



# ఐ లవ్ కైలాసగిరి పేరుతో వ్యూ పాయింట్ ప్రారంభం

## పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** పర్యాటకులను మరింత విశేషంగా ఆకట్టుకునేలా ఆధునిక హంగులతో కైలాసగిరిపై ఐ లవ్ కైలాసగిరి పేరుతో వ్యూ పాయింట్ను నిర్మించారు. పెద్దపెద్ద అక్షరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వెలుగులు వచ్చేలా విద్యుత్ దీపాలను కూడా అమర్చారు. ఇప్పటికే నగరంలో పలు చోట్ల ఉన్న ఐ లవ్ వైజాగ్ బోర్డులు మాదిరిగానే నూతనంగా కైలాసగిరిపై ఐ లవ్ కైలాసగిరి పేరుతో ప్రత్యేక వ్యూ పాయింట్ను నిర్మించగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున బుధవారం ప్రారంభించి మిగతా 2లో

## బాధ్యతలు స్వీకరించిన
# కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతోపాటు, రహస్య పరిరక్షణ ప్రమాణ స్వీకారాలు కూడా పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిఆర్ఓ ఎస్డి అనిత, ఎస్.డి.సి సుమబాల, జెడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, డీఈవో ప్రేమ్ కుమార్, సీపీఓ పీ.బాలాజీ, జెడిఏ వి.టీ.రామారావు, జేడి ఏహెచ్ డాక్టర్ విశ్వేశ్వర రావు, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ స్పెషల్ ఆఫీసర్ నిర్మాలాదేవి, అధికారులు, ఏపిఎంఐపి పిడి లక్ష్మి నారాయణ, ట్రాన్స్ కో ఎస్.ఈ. లక్ష్మణరావు, సివిల్ సప్లైస్ డిఎం మీనా కుమారి, మైన్స్ ఏడి పూర్ణ చంద్రరావు, ఐ.అండ్.పీ.ఆర్ ఏడి డి.రమేష్ తదితర అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు తిలకించారు. ఆనందగజపతి ఆడిటోరియంలో కూడా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, ఎంపిడిఓ గంటా వెంకటరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష
# నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు



(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో యూపీఎస్సీ అధికారులు, పర్యవేక్షకులు, లైజన్ అధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్లకు దక్కని మంత్రి పదవులు

**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి 15 అసెంబ్లీ స్థానాలలో 13 చోట్ల టిడిపి,జనసేన కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. వీరిలో నర్సీపట్నం నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు (7 పర్యాయాలు ఎన్నికయ్యారు), గంటా శ్రీనివాసరావు(4 నియోజకవర్గాల నుంచి 5 పర్యాయాలు) బండారు సత్యనారాయణమూర్తి (పరవాడ 3 నియోజకవర్గాల నుంచి 5 పర్యాయాలు),పి.వి.జి.ఆర్ నాయుడు-గణబాబు 2 నియోజకవర్గాల నుంచి 4 పర్యాయాలు),వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖ తూర్పు నియోజవర్గం నుండి 4 పర్యాయాలు) అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వీరిలో చింతకాయల అయ్యన్నపాత్రుడు,గంటా శ్రీనివాసరావు,బండారు సత్యనారాయణమూర్తి అంత క్రితం మంత్రులుగా పని చేశారు. అలాగే పంచకర్ల రమేష్ బాబు ( 2 నియోజకవర్గాల నుంచి 3 పర్యాయాలు), కొణతాల రామకృష్ణ అనకాపల్లి నియోజవర్గం నుంచి (2 పర్యాయాలు) ఎన్నికయ్యారు. కొణతాల రామకృష్ణ ఒక పర్యాయం రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. అనేక పర్యాయాలు ఎన్నికై, రాష్ట్ర మంత్రులుగా పనిచేసిన వారికి, నాలుగు పర్యాయాలు ఎన్నికైన వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు వంటి వారికి మంత్రివర్గంలో స్థానం లభించకపోవడం ఉమ్మడి విశాఖ జిల్లాలో చర్చినియాంసంగా మారింది. రెండు పర్యాయాలు పాయకరావుపేట నుంచి ఎన్నికైన వంగలపూడి అనితకు మంత్రివర్గంలో స్థానం లభించడం పట్ల ఎవరు అభ్యంతరం తెలపడం లేదు.కానీ సీనియర్లను పూర్తిగా విస్మరించడం మంచిదేనా....? అనే చర్చ సాగుతోంది.కొత్త మంత్రివర్గంలో కొంతమంది సీనియర్లకు స్థానం లభించింది.ఆ సూత్రం ఉమ్మడి విశాఖ జిల్లాకు వర్తించలేదు.చంద్రబాబు నాయుడు గారిని మినహాయిస్తే, ఆనం రామనారాయణరెడ్డి, కింజరాపు అచ్చెన్నాయుడు,కొలుసు పార్థసారథి వంటి సీనియర్లు కూడా మంత్రివర్గంలో స్థానం పొందగలిగారు.

# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన బయోమెట్రిక్ వివరాల ప్రకారం రేషన్ కార్డు అప్‌డేట్ చేయబడుతుంది. మీ ఆధార్ కార్డ్ అప్‌డేట్ కాకపోతే మీరు ముందుగా దాన్ని అప్‌డేట్ చేసుకోవాలి. రేషన్ కార్డు కోసం మీరు రేషన్ పొందే దుకాణానికి వెళ్లాలి. అయితే మీరు రేషన్ కార్డు సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కూడా తనిఖీ చేయవచ్చు. ఒక్కో రాష్ట్రానికి ప్రత్యేక సైట్‌ను రూపొందించారు. మొత్తం సమాచారాన్ని నమోదు చేసిన తర్వాత మీరు రేషన్ కార్డు సమాచారాన్ని తనిఖీ చేయవచ్చు. దీని తరువాత సభ్యులందరూ వెళ్లి బయోమెట్రిక్ ప్రకారం చేయించుకోవాలి.

# మంత్రులిద్దరూ టీడీపీ అధ్యక్షులే

(మొదటి పేజీ తరువాయి)

కాపలాగా ఉంచి ఆమెను బయటకు వెళ్లేందుకు ఆటంకాలు కల్పిస్తూ వైసీపీ ప్రభుత్వం ఓ ఆట ఆడుకుంది. వైసీపీ ప్రభుత్వం నిర్వాకంపై ఆరోపణలు గుప్పిస్తూ నిరంతరం మీడియాలో కనిపించేవారు.

# విద్య వ్యాపారమైన వేళ!

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. రవాణా పేరిట కూడా బాదుడు షురూ చేసారు. విద్యార్థులు వారి తల్లితండ్రులపై అదనపు భారాలను మోపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ స్కూళ్ళతో పాటు కొన్ని ప్రైవేటు స్కూళ్లలో కూడా ఫీజుల దందా మొదలైపోయింది. పాఠశాలలు తెరుచుకోవడానికి ముందే ఫీజులు కట్టించుకోవడం, పుస్తకాలు విక్రయాలు,యూనిఫారంల అమ్మకాలు, బెల్ట్ లు, బ్యాడ్జీల సేల్స్ ప్రారంభమైపోయాయి. విద్యార్థులు .వారి తల్లితండ్రుల వద్ద నుంచి ముక్కుపిండి మరి వసూళ్ళను ఆయా యాజమాన్యాలు చేస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రాప్తికి నిర్ణీత ఫీజులు మాత్రమే వసూలు చేయాల్సి వుండగా వాటిని ప్రక్కలన పెట్టి అధిక ఫీజులను నిర్ణయించి వాటిని వాయిదాల పద్ధతులలో వసూళ్ళు చేస్తున్నారు. పుస్తకాలు తమ వద్దనే కొనుగోలు చేయాలని హుకూం జారీ చేసి మరి కొనపిస్తున్నారు. యూనిఫారంలను కొన్ని స్కూళ్ళ యాజమాన్యాలే దర్జాగా విక్రయిస్తుండగా మరికొన్ని పాఠశాలల యజమానులు బయట ఉండే బట్టల షాపుల వాళ్ళతో ఒప్పందాలు చేసుకుని వారి వద్దనే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఆయా స్కూళ్ళ యూనిఫారంలు వారు సూచించిన షాపులలో తప్పా ఇతరత్ర షాపులలో అవి దొరకవు. ఇక షూలు, సాక్స్ బెల్ట్ లు,బ్యాడ్జీలు కూడా కొందరు స్కూళ్ళ యాజమాన్యాలే విక్రయిస్తున్నారు. బయట మార్కెట్ లో లభించే రేట్ల కంటే అదనంగా వారు వసూళ్ళు చేసుకుంటూ సొమ్ములు చేసుకుంటున్నారు. స్కూల్ ఫీజులను పెంచేసి అదనపు భారాలను మోపడంతో పాటు పుస్తకాలతో పాటు యూనిఫారంలు, బెల్ట్ లు, బ్యాడ్జీలు ఇలా ప్రతి వస్తువును కూడా అధిక మొత్తాలకే విక్రయిస్తూ క్యాష్ చేసేసుకుంటున్నారు. ఇక స్కూల్ బస్సు చార్జీలను కూడా ఈ ఏడాది పెంచేసారు. రవాణా శాఖ చార్జీలు పెంచడాన్ని సాకుగా చూపిస్తూ ఆయా యాజమాన్యాలు తల్లితండ్రులపై అదనపు బారాలను మోపుతున్నాయి. జిల్లాలోఈ తంతు ప్రతి ఏడాదిలాగనే ఈ సంవత్సరం కూడా సాగుతుంది. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు దర్జాగా దోపిడికి పాల్పడుతున్నాయి. కార్పోరేట్ స్కూళ్ళకి తామేమి తీసిపోము అన్న రీతిలో జిల్లాలోని పలు ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు కూడా దందాను సాగిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభంలో దందా జరుగుతున్న విద్యా శాఖ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు పాటించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న స్కూళ్ళ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో వారు మీన మేషాలు లెక్కిస్తున్నారు. విద్యా శాఖ అధికారుల నిఘా ప్రైవేటు స్కూళ్ళపై లేకపోవడంతో ఆయా యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయి. ఫీజుల పట్టికలను స్కూళ్ళలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా వాటి జాడ కన్పించడం లేదు. ఫీజుల నియంత్రణ కమిటీ ఉన్నా కూడా కొన్ని స్కూళ్ళ యాజమాన్యాలు భయం బెరుకు లేకుండా ఫీజుల వసూళ్ళకు పాల్పడుతుంది. ఎల్ కేజీ, యుకెజీలు చదివే చిన్నారులకే వేలవేలు ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితిలు నెలకొంటున్నాయి. 5వ తరగతి లోపు క్లాస్ లకు ఆయా స్కూళ్ళ స్థాయిని బట్టి రూ 10వేల నుంచి రూ. 30 వేల వరకూ కూడా వసూళ్ళు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక హై స్కూల్ తరగతుల విషయానికి వస్తే 6 నుంచి 10 తరగతుల వరకూ రూ. 20 వేల నుంచి 80 వేలు అంతకంటే ఎక్కువ వసూళ్ళు చేస్తున్నారు. నీట్, ఐఐటి ఫౌండేషన్ పేరుతో అదనంగా ఫీజులు బాదేస్తున్నారు. నేటి పోటీ ప్రపంచంలో తల్లితండ్రులు తమ పిల్లలను బాగా చదవించాలని ఆశపడుతుండగా దాన్ని కొన్ని ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు క్యాష్ చేసుకుంటున్నాయి. ఈ ఫీజుల భారాలను మోయలేక తల్లితండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిల్లల చదువుల కోసం అప్పులు చేసుకుని చేతులను కాల్చుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడిపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య, మధ్యతరగతి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఫీజుల నియంత్రణ కమిటీ ఈ దందాపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఫీజులను అరికట్టేలా చూడాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిరాశలో మాజీ మంత్రి అయ్యన్న అనుచరులు

(మొదటి పేజీ తరువాయి)

అందరూ ఆశ్చర్యపోయారు. నర్సీపట్నం నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర మొత్తం సీనియర్ నాయకుడైన అయ్యన్నపాత్రుడికి మంత్రి పదవి దక్కకపోవడంతో అయ్యన్న అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారు.

## సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవంలో
# విశాఖ యంత్రాంగం



(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల పరిధిలో ఏడు చోట్ల ప్రత్యక్ష ప్రసార కేంద్రాలను జిల్లా యంత్రంగం ఏర్పాటు చేయగా స్థానిక ప్రజలు, అధికారులు కార్యక్రమాన్ని వీక్షించారు. ఆయా కేంద్రాల్లో ప్రజలు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు వేశారు. తాగునీటి వసతి కల్పించారు. సంబంధిత క్రతువుని సవ్యంగా నిర్వహించేందుకు అనుగుణంగా నోడల్ అధికారులను, సహాయక నోడల్ అధికారులను నియమించారు. మొత్తం క్రతువుని ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ పర్యవేక్షించారు.

## ఐ లవ్ కైలాసగిరి పేరుతో
# వ్యూ పాయింట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తీసుకొ చ్చారు. స్థానిక వీఎంఆర్డీఏ అధికారులతో కలిసి వ్యూ పాయింట్ను సందర్శించిన ఆయన అక్కడ కాసేపు గడిపారు. అధికారులందరితో కలిసి బృంద చిత్రం దిగారు. పర్యాటకులను ఈ వ్యూ పాయింట్ విశేషంగా ఆకట్టుకుంటుందని, సెల్ఫీ పాయింట్ గా నిలుస్తుందని, ప్రత్యేకతను చాటుకోనుందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# మంత్రి వర్గంలో ఉత్తరాంధ్రకు ఉత్తి చేయే..!

(మొదటి పేజీ తరువాయి)

మూర్తి, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, విశాఖ నార్త్ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విజయనగరం జిల్లా నుంచి కళా వెంకట్రావు, బేబీనాయన, అదితి గజపతి, శ్రీకాకుళం నుంచి కొండ్రు మురళీ ఇలా చాంతాడులా ఆశలు పెట్టుకున్న వారందరికీ మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. ఉత్తరాంధ్ర గడ్డపై వైఎస్ఆర్‌సీపీని దారుణంగా ఓడిస్తే మంత్రి వర్గంలో తమ నేతలకు చోటు లేకుండా చేస్తారా అన్న అభిప్రాయం స్థానిక నేతల్లో వ్యక్తమవుతోంది. విశాఖ అర్బన్‌లో పూర్తి మెజార్టీని కూటమి నేతలకు కట్టబెడితే ఒక్కరికీ చోటు లేకుండా చేయడాన్ని విశాఖ వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# నూతన విద్యా సంవత్సరం ప్రారంభం

### - నేటి నుండి ప్రారంభం కానున్న పాఠశాలను
### - ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు

**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. సుమారు 55 రోజుల సెలవుల అనంతరము నేటి నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు. ఈ పాఠశాలల్లో అనేకమంది విద్యార్థుల ప్రగతికి బాటలు వేయనున్న ఉపాధ్యాయులందరికీశు భాకాంక్షలు తెలియజేస్తూ: మీ పాద స్పర్శతోనే తరగతి గదులు ప్రాణం పోసుకుంటాయి. మీ స్వప్నాలతోనే భావితరం పురుడు పోసుకుంటుంది. మీరు నోరు విప్పితే విజ్ఞానం సుగంధమై గదంతా పరుచుకుంటుంది.నల్లబల్లపై సుద్దముక్కతో మీరు లిఖించేవి తెల్లని అక్షరాలు మాత్రమే కాదు-అవి జాతి భవిష్యత్తుకు బంగారు బాటలు. బ్రహ్మరాత అని వినటమే,మీరు కదా పిల్లల తల రాతల్ని మార్చే అక్షర బ్రహ్మలు. బోధనలో వివక్షత చూపిన ద్రోణాచార్యుడు గురువు కాదు-మీరు నిజమైన గురువులు. విద్యను సార్వత్రికం చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మీకు ఆదర్శం కావాలి. పద నేస్తమా ! రేపటి వెలుగుల కోసం-నేటి అలుముకున్న ఈ చీకట్లను చీల్చుకుంటూ జాతి భవిష్యత్తును తరగతి గదిలోనే నిర్మిద్దాం.. పదండి ముందుకు. వేమన, శ్రీశ్రీ, ఆరుద్ర, ఆత్రేయ,సినారె.. ఎందరో మహానుభావుల స్పూర్తితో. ఉపాధ్యాయులందరికీ వందనాలు.

# తెలుగుదేశం అధిష్టానం పునరాలోచించుకోవాలి

### నర్సీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావాడ సత్యనారాయణ



**నర్సీపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** బుధ వారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు, టిడిపి పాలిట బ్యూరో సభ్యుడు మాజీమంత్రి అ య్యన్నపాత్రుడుకు చో టు లేకపోవడంపై పునరా లోచన చేయాలని నర్సీప ట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టిడిపి సభ్యుడు రావాడ సత్యనారాయణ తెలుగు దేశం పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, అధికార పార్టీ చేస్తున్న తప్పులను ఎత్తి చూపిస్తూ, ధైర్యంగా నిలబడి పోరాడిన నాయకుడు అయ్యన్నపాత్రుడన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17కు పైగా కేసులు పెట్టినప్పటికీ భయపడేది లేదంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించే దమ్మున్న నాయకుడు అయ్యన్నపాత్రుడన్నారు. కష్టకాలంలో పార్టీకి, పార్టీ కార్యకర్తలకు ఆయన ధైర్యంగా నిలిచారన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సుమారు నర్సీపట్నం నియోజకవర్గంలో 25 వేల మెజారిటీ సాధించి రికార్డు నెలకొల్పారన్నారు. 1983 నుండి వరుసగా పదిసార్లు పోటీచేసి ఏడుసార్లు గెలిచిన సీనియర్ నాయకుడైన అయ్యన్నకు మంత్రి పదవి ఖచ్చితంగా వస్తుందని అందరూ ఆశించామని, అయితే అటువంటి వీరోచిత నాయకునికి మంత్రి మండలిలో స్థానం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ పరిస్థితి నాయకులకు కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లు అవుతుందన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, తప్పకుండా ఆయన ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటారని అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకు నిస్వార్థంగా పనిచేసే ఏ నాయకుడికి అన్యాయం జరగదని, రాగల రెండు మూడు రోజుల్లోనే అయ్యన్నపాత్రుడు మంత్రి అవుతారని రావాడ సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మానసిక ఉల్లాసం కలిగించే వనాలతో
# భవిత విద్యా కేంద్రాలకు కొత్త వెలుగు

### విజయ భాస్కర్, రీజినల్ జాయింట్ డైరెక్టర్, విద్యాశాఖజి



**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** మానసిక ఉల్లాసం కలిగించే ఇంద్రియ వనాలతో భవిత విద్యా కేంద్రాలకు కొత్త వెలుగు వచ్చిందని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్, విజయ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మధురవాడలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో కూడిన భవిత విద్యా కేంద్రంలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇంద్రియ వనాలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. ప్రధానంగా మొక్కలు, పువ్వులు మానసిక వికాశానికి ఉపయోగపడతాయన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకొని విశాఖ మహానగరంలో భవిత విద్యా కేంద్రాలలో పూల మొక్కలు, ఔషధ మొక్కలు నాటడం ఆనందదాయకం అన్నారు. ఏపీ స్టేట్ ఐడి కోఆర్డినేటర్ శైలా కల్పన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యం అన్నారు. మూడేళ్లు పెరిగిన ఒక చెట్టు ఏడాదికి ఒక టన్ను ప్రాణవాయువు ఇస్తుందన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకొని ప్రతి ఒక్కరూ కనీసం 10 మొక్కలు నాటి పెంచాలన్నారు. అలా పెంచితే మన శీతోష్ణస్థితి చల్లబడుతుంది అన్నారు. అధిక సంఖ్యలో మొక్కలు నాటడానికి పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు అత్యధికంగా నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అన్నారు. ప్రతి విద్యార్థి చేతా మొక్కలు నాటి పెంచే విధంగా చైతన్య వంతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా అదనపు సమన్వయకర్త బి శ్రీనివాస్, ఐఇ కో ఆర్డినేటర్ బి గీత, ఎన్ జి సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్ బాబూరావు, ఎం ఇఒలు రవీంద్ర బాబు, అనురాధ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు చేత పువ్వులు , ఔషధ మొక్కలు నాటారు.

# బాల కార్మికుల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత

**శ్రీకాకుళం టౌన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** బాల కార్మికుల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత కావాలని జెసిఐ జోన్ కోఆర్డినేట్ దూసి సంతోష్ పిలుపునిచ్చారు నగరంలో చైతన్య సహకార జూనియర్ కళాశాలలో బుధవారం బాల కార్మికుల నిర్మూల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ 2002 నుంచి ప్రతి సంవత్సరం జూన్ 12న బాల కార్మికులు వ్యతిరేక ప్రపంచ దినోత్సవం జరుపుకుంటున్నారు బాలలను పనిలో కాకుండా బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ శ్రీకాకుళం మెయిన్ వ్యవస్థాపకులు జామి భీమశంకర్, అధ్యక్షులు అనిల్, బి .మధు, బరాటం సంతోష్, మిమిక్రీ శివ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చన్న కలిసిన పట్టణ తెలుగుదేశం నేతలు

**శ్రీకాకుళం టౌన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** టెక్కలి శాసన సభ్యులుగా అఖండ విజయం సాధించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో ఘనవిజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కింజరాపు అచ్చం నాయుడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో ఆయనను విజయవాడలో కలిసి శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదరాపు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం నగర డివిజన్ ఇంచార్జ్ కవ్వాడ సుశీల, సీపానరమ, అసిరమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 420 రోజుకు చేరిన అన్న క్యాంటీన్



**శ్రీకాకుళం టౌన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** నిత్యం వందలాది మంది ఆకలి తీరుస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. గత ఏడాది ప్రారంభించిన అన్నా క్యాంటీన్ నేటికీ 420 రోజులకు చేరుకున్నా అన్నార్తులు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇప్పటికి నిర్వహిస్తూ చరిత్రలో నిలిచిపోతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు మానసపుత్రికగా ప్రారంభమైన అన్నా కాంటీన్లు మూతపడడంతో శంకర్ ఆధ్వర్యంలో నగరంలో రెండు ప్రాంతాల్లో కాంటీన్ల నిర్వహణను ప్రారంభించారు. ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రతిరోజూ భోజనాలను అందిస్తూ వస్తున్నారు. రుచికరమైన భోజనం అందిస్తుండడంతో యాచాకులు, ఆనాధలు, వివిధ కారణాలతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సైతం అన్నా క్యాంటీన్ వద్ద భోజనాలు చేస్తూ శంకర్ను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నారు. ఎన్ని దానాలు చేసిన తీసుకునే వారికి సంతృప్తి కలగదు, అయితే కడుపునిండి సంతృప్తి చెందే అన్నదానం మించిన దానం లేదని, నిత్యం అటువంటి దానం చేసే అవకాశాన్ని, తద్వారా సంతృప్తిని భగవంతుడు తనకు కల్పించాడని శంకర్ పేర్కొంటారు. తనకు కలిగినంత వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించాలి

**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తున్నట్టు స్టీల్ మంత్రి కుమారస్వామి, ఆంధ్రప్రదేశ్ చెందిన స్టీల్ సహాయం మంత్రి వర్మ ప్రకటించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. బుధవారం ఉక్కునగరం లోని స్టీల్ సిఐటియు కార్యాలయంలో స్టీల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌ను ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తున్నట్టు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ పూరి ప్రకటించడాన్ని స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు స్వాగతిస్తోందని ఆయన అన్నారు. దీనికి ప్రధాన కారణం కార్మికుల సుదీర్ఘ పోరాట ఫలితమని ఆయన అన్నారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతోందని, కాబట్టి నూతన స్టీల్ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి వర్మ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తున్నట్టు, దీనిని సెయిల్ లో విలీనం చేస్తున్నట్టు ప్రకటించాలని ఆయన కోరారు. అదేవిధంగా పూర్తిస్థాయి ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సెయిల్ కార్మికులకు నూతన వేతనాలు అమలు చేసినా ఇక్కడి కార్మికులకు అమలు చేయకుండా కార్మికులను మనోవేదనకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యాజమాన్యం సకాలంలో వేతనాలు చెల్లించకుండా కార్మికులను సమాజం ముందు దోషులుగా, దొంగలుగా చిత్రీకరిస్తోందని దీనిని తక్షణం ఆపి సకాలంలో జీతాలు చెల్లించాలని ఆ విధమైన ఆదేశాలను ఇవ్వాలని ఆయన కోరారు. వీటిని చేయడం ద్వారా భారతదేశం ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని ఆయన వివరించారు. కనుక ఈ విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను ప్రజలు దృష్టికి తీసుకువెళ్లాలని ప్రధాన ఆశయంతో గడచిన ఏడు సంవత్సరాలుగా స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ అనేకమంది ప్రజలకు తమ రక్తాన్ని అందించిన స్టీల్ కార్మికుల వీరోచిత పోరాటానికి నిదర్శనమని ఆయన అన్నారు. మొదటి సంవత్సరంలోనే ఈ రక్తదాన శిబిరానికి గవర్నర్ ప్రశంసలను అందుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సంవత్సరం ఈనెల 14వ తారీఖున రక్తదాన శిబిరాన్ని ఉక్కు నగరంలోని సి డబ్ల్యూ సి-1(అంబేద్కర్ కళాక్షేత్రం) లో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీని ద్వారా స్టీల్ కార్మికుల మనోబిస్టాన్ని కేంద్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, టి వి కె రాజు, కెవి సత్యనారాయణ, మరిడయ్య, నీలకంఠం, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చంద్రబాబుతోనే
# సంక్షేమపాలనకు శ్రీకారం

**వంగర, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమపాలన ఈ రోజు నుండి ప్రారంభం కానుందని, అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే మొదలుకానుందని రాజాం నియోజక వర్గ టీడీపీ బీసీ సెల్‌ఉపాధ్యక్షురాలు గంటా పద్మ అన్నారు.బుధ వారం నాడు ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాక్షస,అరాచక పాలన కుప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించి,రాష్ట్రసంక్షేమ పథకాలను అందించనున్నకూటమిప్రభుత్వం అధికారంలోకి ప్రజలు తీసుకొచ్చారన్నారు. ఈ రోజు నుంచి ప్రాజాభిమాన ప్రభుత్వం అధికారం చేపట్టిరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె పేర్కొన్నారు.పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి,ఆచరించి తమ ప్రభుత్వం ముఖ్యమంత్రిచూపిస్తారని ఆమెవివరించారు.సంక్షేమంతో పాటేఅభివృద్ధికి, పాలనాసంస్కరణలకుకూడాబాటలు వేస్థారన్నారు. ప్రజలఅభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ప్రభుత్వం వచ్చిందన్నారు.తమ ముఖ్యమంత్రి అన్నివర్గాల ప్రజల ఆత్మబంధువు అవ్వనున్నారని,పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్టీఆర్ ఆశయసాధనఅదేనన్నారు.ప్రతి అడుగూ ప్రజల కోసంవేస్తారన్నారు.క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనేమానాయకుని ప్రధాన ధ్యే యమన్నారు.

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన అన్నఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని నాడు 1983 లో స్థాపించారని వివరించారు.మా పార్టీవల్లపేద,బడుగు,బల హీనఅన్నివర్గాలకున్యాయంజరుగుతుందన్నారుప్రజల బాగోగులకోసం పనిచేసే ప్రభుత్వంఅధికా రంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిందని ఆమె ఆనందం వ్యక్తంచేశారు.

## విద్య,ఉపాధ్యాయ సమస్యల
# పరిష్కారం కొరకు ప్రభుత్వం చొరవ చూపాలి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మావతి




**బొబ్బిలి, జూన్ 12, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అనేక విద్య, ఉపాధ్యాయ , పాఠశాల సమస్యల పరిష్కారానికి కొత్త ప్రభుత్వం చొరవ చూపాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్ జి ఓ హెూమ్ నందు ఏ పి టి ఎఫ్ బొబ్బిలి డివిసిన్ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 117 వ జి ఓ ని తెచ్చి 3,4,5 తరగతులను ఉన్నతపాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక విద్యారంగాన్ని ఉనికి కోల్పోయేలా చేసిందన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న 117 జి ఓ ను రద్దుచేసి ప్రాథమిక విద్యను కాపాడలన్నారు. తద్వారా గ్రామాల్లో మూతబడిన పాఠశాలలను తెరిపించేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఒకే సిలబస్ ను అమలు చేయాలను ఒకే పరీక్ష విధానాన్ని అమలు చేయాలని కోరారు. కె జి బి వి బోధనా సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా విధుల్లో కొనసాగించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె సి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులును బోధనేతర పనుల నుండి తప్పించి బోధనకు పరిమితం చేయాలనికోరారు. ముందు పదోన్నతులు కల్పించి మెగా డి ఎస్ సి ని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఎం టి ఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీక రించాలని కోరారు. పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు కొనసాగే లా కొత్త ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏ పి టి ఎఫ్ నాయకులు లక్ష్మణ రావు,,కె శ్రీను, అర్ రామకృష్ణ, ఎస్ ఎల్లయ్య, తదితర పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలలకు స్టూడెంట్ కిట్లు



**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్లను సరఫరా చేసే కార్యక్రమంలో భాగంగా పాఠశాల వారీగా విద్యార్థులకు అందించే బ్యాగులు, పుస్తకాలు ఇతర సామగ్రి విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, సిఆర్ఎంటిలు పాల్గొని విద్యార్థి కిట్లును సిద్ధం చేశారు.

# ప్రభుత్వ నిబంధనలు అనుసరించాలి: ఎంఈఓ



**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు యాజమాన్యాలతో మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు ప్రైవేటు పాఠశాలల పాటించవలసిన నియమాలను నిబంధనలను వివరించి ప్రభుత్వ విద్యాశాఖ ఉత్తర్వులు అనుసరించి పాఠశాల నిర్వహణఉండాలని ఆదేశించిన మండల విద్యాశాఖ అధికారులు. విద్యార్థుల రవాణాకు ఉపయోగించే బస్సులు అనుమతులు, పాఠశాలల ప్రభుత్వ అనుమతి, పత్రాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించుకోవాలని, తరగతుల నిర్వహణ పాఠశాలల కు ఉండవలసిన అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేని యెడల చర్యలు తీసుకోబడతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. విద్యా హక్కు చట్ట ప్రకారము నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోబడతాయని మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# వీధి దీపాలు పునరుద్ధరించాలి



**డుంబ్రిగుడ, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో వీధి దీపాలు పునరుద్ధరించాలని స్థానిక మండల కేంద్రం వాసులు కోరుతున్నారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వీధి దీపాలు లేకపోవడం తో మెయిన్ రోడ్ లో తిరగడానికి స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నామని, హైవే రోడ్డు కావడం దీనికి తోడు మూగజీవాలు రోడ్డుపైన పడుకుని ఉండటం, దీనికి తోడువాహనాలు వేగంగా వస్తుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామస్తులు బయందోళనకు గురవుతున్నామని అంటున్నారు. తక్షణమే స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి మెయిన్ రోడ్డు కిరువైపుల వీధి దీపాలు పునర్దరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎల్ఈడి స్క్రీన్‌పై సీఎం ప్రమాణ స్వీకారం వీక్షణ

**- చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం**

**: మాజీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు**



**నరసన్నపేట, జూన్ 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు స్థానిక జట్టు కళాసి యూనియన్ భవనం వద్ద ఏర్పాటుచేసిన ఎల్ఈడి స్క్రీన్ పై ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కనులారా వీక్షించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు, మంత్రులుగా ప్రమాణం చేసిన జనసేన అధినేతకొణిదల పవన్ కళ్యాణ్, శ్రీకాకుళం జిల్లా నుండి మంత్రివర్గంలో స్థానాన్ని సంపాదించిన కింజరాపు అచ్చం నాయుడు ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో వీక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్న నమ్మకంతో ప్రజలు అఖండ మెజారిటీతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, అన్ని వర్గాల ప్రజల సహకారంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమాన్ని నెరవేరుస్తుందని, నరసన్నపేట నియోజకవర్గం అభివృద్ధి, నరసన్నపేట పట్టణ అభివృద్ధి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట మాజీ ఉపసర్పంచ్, తెలుగుదేశం నాయకులు సాసుపల్లి కృష్ణబాబు అన్నారు.

# మంత్రిగా సంధ్యారాణి ప్రమాణ స్వీకారం కార్యకర్తల్లో ఆనందం



**సాలూరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** సాలూరు గుమ్మడి సంధ్యారాణి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆమెకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగింది సాలూరు నియోజకవర్గ నాయ కులు కార్యకర్తలు ఆనందముతో సాలూరు పట్టణంలో నియోజకవర్గ పరిధిలో కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు సంధ్యారాణి మూడుసార్లు ఓటమి చెందిన నిరాశ పడకుండా ధైర్యంతో ఉండేవారు ఆమె సేవలను గుర్తించే చంద్రబాబు నాయుడు సాలూరు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు, పార్లమెంట్ బ్యూరో సభ్యురాలుగా పదవి ఇవ్వడం జరిగింది సంధ్యా రాణి కార్యకర్తలు అంతమందిని కలుపుకుంటూ పార్టీ ఆదేశాల ప్రకారం తెలుగు దేశం పార్టీకి సాలూరు నియోజకవర్గం లో జీవం పోశారు పార్టీకి ఐదు సంవత్స రాలు కష్టపడి సేవలందించారు ఆమె సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రిగా అవకాశం ఇవ్వడం జరిగింది సంధ్యారాణి కష్టానికి ప్రతిఫలం దక్కింది సాలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఆమె ప్రమాణస్వీకారానికి అధిక సంఖ్యలో విజయవాడ వెళ్లడం జరిగింది మంత్రి సంధ్యారాణి విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అన్ని వర్గాల ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత

**బొబ్బిలి, జూన్ 12, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు. బాలకార్మిక వ్యవస్థ సామాజికనేరమని దాని నిర్మూలన మనందరి బాధ్యతని రోటరీ క్లబ్ అధ్యక్షులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు పిలుపు నిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ( ఐటిఐ) లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీరోటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జె సి రాజు మాట్లాడుతూ బాల్యం చాలా విలువైనది దాన్ని బ్రతికించుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉన్నదన్నారు.బాలల చేత పనిచేయించటం, పనికి పెట్టుకోవటం చట్టరీత్య నేరమన్నారు. ఇటుక బట్టీలల్లో, బైక్ ,సైకిల్ రిపేరు షాపుల్లో, స్వీట్ దుకాణాల్లో, షాపుల్లో, ఇంటిలో పనిమనుషులుగా పిల్లలు పనిచేస్తున్నారని వారు వుండవలసింది బడిలో ,పనిలో కాదని అన్నారు. ప్రతిబాలిక, బాలుడు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లి నాణ్యమైన విద్యను పొందేలా చేయాలన్నారు. రోటరీ ప్రెసిడెంట్ ఎలెక్ట్ %ూ% శ్రీనివాసన్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికుల విద్యకోసం అన్ని వసతులతో కూడిన పాఠశాలలను ప్రభుత్వం నెలకొల్పి



నిర్వహించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ రోటరీ సంస్థ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనం కోసం కృషి చేస్తున్నాదని అన్నారు కార్యక్రమంలో ఐ టి ఐ సిబ్బంది సి హెచ్ ప్రసాద్, ఏ ప్రసాద్,హరి కృష్ణ,రామ కృష్ణ,శివ కాంత్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నీళ్ళ ట్యాంక్‌లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, జూన్ 12, మేజర్‌న్యూస్:** మున్సిపల్ నీళ్ళ ట్యాంక్ లు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా రెవెన్యూ ఆఫీసర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, వార్డు ఎమినిటీ సెక్రటరీ మరియు వార్డు శానిటేషన్ అండ్

**మార్కెట్లో ఉన్న షాపు యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి**

ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో మునిసిపల్ మార్కెట్, మేదరబంద షాపింగ్ కాంప్లెక్స్, రాణి మల్లమ్మ దేవి పార్కులో గల నీళ్ల ట్యాంకు మరియు పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న నీళ్ల ట్యాంకులను పరిశీలించారు. మేదర బంద షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఉన్న డ్రైన్‌ను పరిశీలించి కాలువలో పూడికలు తొలగించవలసిందిగా ఆదేశించారు. మునిసిపల్ మార్కెట్లో షాపులను పరిశీలించి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న షాపులు యజమానులు కాలువలు నిర్మించాల్సిందిగా, మెయిన్ గేట్ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా వాటికి అంచనాలు తయారు చేయవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ వారికి ఆదేశించారు. తదుపరి రాణి మల్లమ్మ దేవి పార్కు వద్ద ఉన్న నీళ్ల ట్యాంకును మరియు పోలీస్ స్టేషన్కు ఎదురుగా ఉన్న నీళ్ల ట్యాంకులను పరిశీలించారు.

# బాల్యవివాహాలు చేస్తే చట్టరీక్ష నేరం కఠిన చర్యలు తప్పవు

**బేటి బచావో... బేటీ పడావో కార్యక్రమంలో సిడిపిఓ బి సత్యవతి**

**సాలూరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సాలూరు పట్టణంలో బంగారం కాలనీ, బంగారంపేట, చిన్న హరిజన పేట లలో భేటీ బచావో.. భేటీ పడావో అను ఆడపిల్లల రక్షణ కార్యక్రమాన్ని సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సి డి పి ఓ బి సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బి సత్యవతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని అలాగే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆడపిల్లలను రక్షిద్దాం.. ఆడపిల్లలను చదివేద్దాం అని అన్నారు. అలాగే బాలికల హక్కుల గురించి మహిళలకు తెలియజేశారు. ముఖ్యంగా గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. కష్టము ఆపద సమయాలలో మగవారి నుండి ఎటువంటి రక్షణ అవసరమో వాటి గురించి వివరించారు. అంతేకాకుండా పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధి గురించి మహిళలకు విసిదీకరించారు. సమాజంలో బాలి వివాహాలను అరికట్టడం మన అందరి బాధ్యత అని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న బాలింతలు, గర్భిణీలు, చిన్న పిల్లలు తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రతిరోజు అంగన్వాడి



కేంద్రాలకు హాజరై ప్రభుత్వ అందిస్తున్న పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం పరుచుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ఆవశ్యకత గురించి కళాజాత బృందాలు చే అవగాహన కల్పించారు.

అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న గర్భిణీలు బాధితులు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ భారతి, తిరుపతమ్మ మరియు అంగన్వాడి కార్యకర్తలు సంధ్య, ప్రవీణ, గీత, ప్రమీల, లక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు 40 శాతం వైన్ షాపులను కేటాయించాలి



**-విజయనగరం జిల్లాకే యాత కార్పొరేషన్ పదవి కేటాయించాలి**

**-ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న యాత కులస్తులకు ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి**

**-ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం డిమాండ్**

**విజయనగరం బ్యూరో, జూన్ 12, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిన విధంగానే రాష్ట్రంలో ఉన్న కల్లుగీత కార్మికులకు 40శాతం వైన్ షాపులను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం విజయనగరం జిల్లా శాఖ డిమాండ్ చేసింది.బుధవారం విజయనగరం జిల్లా కేంద్రంలో ని కె.ఎల్.పురం సి.ఐ.టి.యు కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే యాత సాధికారత కార్పొరేషన్ చైర్మన్ పదవి విజయనగరం జిల్లాకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉత్తరాంధ్ర జిల్లాలో విజయనగరం జిల్లలో యాత కులస్తులు అధికంగా ఉన్నారన్నారు.వైన్ షాపుల్లో ఉద్యోగులుగా కల్లు గీత కార్మిక కుటుంబాలకే అవకాశం కల్పించాలన్నారు.నీరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలన్నారు. కల్లు గీత కార్మికులకు రూ.4వేలు ఫించన్లు ,చంద్రన్న భీమా కింద పది లక్షలు ఇవ్వాలన్నారు. కల్లు గీత కార్మికులకు సామాజిక భవనాలకు స్థలాలు మంజూరు చేసి, భవనాలు నిర్మాణాలు చేయాలన్నారు.కల్లు ను మత్తు పదార్థాల జాబితా నుంచి తిలగించి శీతల పానీయాలుగా గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జమ్మల అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిమ్మ అప్పారావు, జిల్లా కన్వీనర్ కొలుసు శ్రీను, కోశాధికారి బంగారు నాయుడు, యాత సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, శెట్టి బలిజ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు గుత్తుల మధు సూధన్ రావు, సొసైటీ ప్రెసిడెంట్లు అప్పల స్వామి, జి.దేవుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చి దిద్దిదాం

**: కేసలి అప్పారావు**

**విజయనగరం బ్యూరో, జూన్ 12, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ రోజు విజయనగరం పట్టణంలో కోట జంక్షన్ నుండి మూడు లాంతర్లు వరకు బాలలతో, బాలలు కోసం పనిచేస్తున్న జిల్లా స్థాయి విభాగాల అధికారులు, సిబ్బందితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు జెండా ఊపి భారీ స్థాయిలో ర్యాలీ నీ ప్రారంభించారు. సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలలు తప్పకుండా బడిలో ఉండాలి తప్ప, పనిలో ఉండకూడదని అలగే పనిలో ఎవ్వరైనా చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బాలలను పనిలో పెట్టుకుంటే వారిపై. భారీగా జరిమానాలు విధించి, శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు. రాష్ట్రములోని అందరి సహకారం, సమన్వయంతో బాలల భద్రత కు, రక్షణకు, సంరక్షణకు శక్తివంచన లేకుండా కృషిచేసి వారి బంగారు భవిష్యత్తు కి పునాదులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్ పర్సన్ జీ హిమబిందు, పోలీసు శాఖ నుండి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బెండు వెంకటరావు, దిశా పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరిసింగ రావు, ఎస్ ఐ వారు మాట్లాడుతూ అంతర్జాతీయంగా కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో బాల కార్మికులకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవాన్ని ప్రారం భించింది, ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా బాల కార్మికుల నిర్మూలన కోసం



దృష్టి సారించింది దీనిని తొలగించడానికి అవసరమైన చర్యలు ప్రయత్నాలు చేస్తోంది. ఈ రోజు ప్రభుత్వాలు, యజమానులు, కార్మికుల సంస్థలు, పౌర సమాజం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మంది పిల్లలను బాలకార్మికుల దుస్థితిని గుర్తించడానికి, వారికి సహాయపడటానికి పునరావాసం కల్పించడానికి తరచుగా పోరాడుతోందనీ తెలిపారు జిల్లా కార్మిక శాఖ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, చంద్ర శేఖర్, శ్రీనివాసరావు, కిరణ్, మహిళా శిశు సంక్షేమ శాఖ పట్టణ ప్రాజెక్టు అధికారి జీ.ప్రసన్న, మిషన్ వాత్సల్య సిబ్బంది యాళ్ల నాగరాజు, రామకోటి, వెంకటరావు, అప్పారావు, చైల్డ్ లైన్ సిబ్బంది అరుణ్ కుమార్, మీనా, గౌరీ, వైసిబి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఝాన్సి రాణి,ఫాల్గుణ, అడ్వకేట్ బ్యోల రాణి, అంగన్వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో స్ప్రేయింగ్ పూర్తి : డి ఎం ఓ



**పార్వతీపురం రూరల్, జూన్ 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల ప్రభుత్వ వసతి గృహాలకు వేసవి సెలవులు పూర్తయి పున ప్రారంభం నాటికి వసతి గృహాల్లో దోమల నివారణ మందు పిచికారీ (స్ప్రేయింగ్) పూర్తి కావచ్చిందని జిల్లా మలేరియా అధికారి టి. జగన్ మోహనరావు చెప్పారు. ఇందుకు సంబంధించి స్థానిక జిల్లా మలేరియా కార్యాలయంలో బుధవారం అయినా విలేకరులతో మాట్లాడారు. వసతి గృహాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ,సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఏసిఎం5% దోమల మందు స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని , పాఠశాలలు ప్రారంభం నాటికి దోమల ప్రభావం తగ్గి విద్యార్థుల్లో సీజనల్ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు.ఇప్పటికే మలేరియా ప్రభావిత గ్రామాల్లో మొదటి విడత దోమల మందు పిచికారీ కొనసాగుచున్నదనీ,287 గ్రామాల్లో పూర్తి కావచ్చిందని ఇంకా 114 గ్రామాల్లో జరగనున్నదని తెలిపారు. వసతి గృహాల పరిధిలో వైద్య సిబ్బంది వద్ద అవసరమైన జ్వర నిర్ధారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉంచాలని,పలు గ్రామాల నుండి హాస్టల్స్ లో చేరబోయే విద్యార్థుల ఆరోగ్యం పై వైద్య సిబ్బంది దృష్టి సారించాలన్నారు. వసతి గృహాల్లో చేరేందుకు అనేక ప్రాంతాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు వస్తుంటారని వీరి ఆరోగ్య పరిస్థితిపై కూడా దృష్టి సారించి ముందస్తు చర్యలు లో భాగంగా రక్త నమూనాలు కూడా సేకరించడం చేస్తామన్నారు.

# సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ, జనసేన పార్టీ నాయకులు



**పాచిపెంట, జూన్ 12, మేజర్‌న్యూస్:** జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం జరగడంతో పాచిపెంటలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు పాచిపెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో స్థానిక మీ సేవ కూడలి వద్ద భారీ స్క్రీన్ ను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తిలకించేందుకు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగినప్పుడు భారీ స్థాయిలో బాణాసంచ పేల్చి బారి ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో 1,28,198 మందికి స్టూడెంట్ కిట్స్

**- పాఠశాల ప్రారంభం నుండే పంపిణీ**

**- జిల్లా విద్యా శాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్**



**విజయనగరం బ్యూరో, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఈ నెల 13 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రారంభించిన రోజు నుండే విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళ వారం నాటికీ 20 శాతం వరకు నోట్ పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు, బెల్ట్, షూస్ తదితర సామాగ్రి పాఠశాలలకు చేరవేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,28,198 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ రూపంలో యూనిఫారాలు, షూస్, సాక్స్ , బెల్ట్. స్కూల్ బాగ్, నోట్ పుస్తకాలు, టెక్స్ట్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 1 వ తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీ, 6 వ తరగతి విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలను కూడా అందించనున్నట్లు తెలిపారు. మొత్తం కిట్లు రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో జిల్లాకు చేరనున్నాయని, ఎప్పుడు వచ్చినవి అప్పుడు వెంట వెంటనే పాఠశాలలకు తద్వారా విద్యార్థులకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.

# 15న జాబ్‌మేళా..

**విజయనగరం బ్యూరో, జూన్ 12, మేజర్‌న్యూస్:** జాబ్ డీలర్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 15న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు బిసికాలనీ ప్రభుత్వ ఐటిఐలో ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ డీలర్స్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలో ఫ్రంట్ ఆఫీసు, టెలి కాలింగ్, హెల్పర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్స్, డ్రైవర్స్ మొదలగు 150 ఉద్యోగాలు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో అసిస్టెంట్ మేనేజర్, అడ్వైజర్స్, పార్టనర్స్ తదితర 50 ఉద్యోగాలభర్తీ జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌సిఎస్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లోని జాబ్ సీకర్స్ లాగిన్‌లో నమోదు చేసుకొని, ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకుప్రభుత్వ ఐటిఐలో జరిగే ఇంటర్వ్యూకి, సంబంధిత సర్టిఫికేట్ కాపీలు, రెండు పాస్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 8919179415 నంబరుకు సంప్రదించాలని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అరుణ సూచించారు.

# గ్రామస్థాయిలో ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన మహిళలు



**పార్వతీపురం రూరల్, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెదేపా నాయకులు నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన సందర్భంగా గ్రామ స్థాయిలో సచివాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి టీవీల ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో మహిళలు వీక్షించారు. బుధవారం ఉదయం 11 గంటల 40 నిమిషాలకు జరిగిన ఈ ప్రమాణ స్వీకారాన్ని చూసేందుకు మహిళలు తరలివచ్చారు. మండలంలోని ఎమ్మార్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వంగపండు లక్ష్మితో కలిసి ఆ గ్రామానికి చెందిన మహిళలు యువకులు ఈ ప్రమాణ స్వీకారాన్ని చూసి హర్షధ్వానాలతో వారి మద్దతును తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి కూటమి అభ్యర్థులు భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. బుధవారం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుతో పాటు 24 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయగా ఇందులో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం అధిక సంఖ్యలో యువత చప్పట్లు కొడుతూ మిఠాయిలు పంచుకుంటూ సందడి చేశారు.

# తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అలవాటు చేసుకోవాలి

**జిల్లా జడ్జి జులై అహ్మద్ మౌలానా**




**శ్రీకాకుళం టౌన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశముల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా నేడు వైద్య ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శ్రీకాకుళం కార్యాలయం లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ చేసుకోవడం వారి ప్రాథమిక కర్తవ్యంగా భావించాలని మనిషి ఆరోగ్యం గా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలము కాబట్టి మనం ఆస్తులు ఎలా సంపాదించుకొని భద్రపరచు కుంటామో అంతకంటే ఎక్కువగా ఆరోగ్యాన్ని భద్రపరుచుకోవాలని తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అనేది ప్రజలు అలవాటు చేసుకోవాలని తద్వారా ప్రాథమిక దశలోనే వ్యాధిని తెలుసుకొని మందులు వాడే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కే. ఈశ్వర రావు, ప్రెసిడెంట్, డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్, శ్రీకాకుళం, డాక్టర్. వెంకట్, (మెడికల్ ఆఫీసర్), డాక్టర్ హరినాయుడు, మెడికల్ ఆఫీసర్ మరియు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో భాగంగా 200 మంది పాల్గొనగా 104 మందికి బీపీ, షుగర్ టెస్ట్ చేయడం జరిగింది.

## సామాజిక సేవా కార్యక్రమంలో
# అవంతి ఇంజనీరింగ్ కళాశాల



**తగరపువలస, జూన్ 12, మేజర్‌న్యూస్:** అవంతి ఇంజనీరింగ్ కళాశాల అధిపతి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం సదు రు సాయి సేవాశ్రమంలో అన్నదానము చేయడం జరిగినది. ఈ సందర్భంగా పేదవారికి పళ్ళు, స్వీట్స్, దుప్పట్లు పంచడం జరిగినది, ఈ కార్యక్రమంలో సేవాశ్రమం వారి వైయస్ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షరీఫ్, బేసిక్ సైన్స్ విభాగాధిపతి జె.ఆర్. జి పట్నాయక్, అధ్యాపకులు వి. ప్రదీప్ కుమార్, చిన్నయ్య, రాము విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చోడవరంలో అంబరానంటిన
# తెలుగు తమ్ముళ్ల సంబరాలు



**చోడవరం, జూన్ 12, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంతోపాటు మండలం లోని పలు గ్రామాలలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరుగు లేని విజయం సాధించి, ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి బుధవారం ప్రమాణస్వీకారం చేయడంతో గ్రామాలలో తెలుగు తమ్ముళ్లు పండగ చేసుకున్నారు. గజపతినగరం గ్రామంలో మాజీ సర్పంచ్ కనిశెట్టి రామునాయుడు, మాజీ జెడ్పిటిసి కనిశెట్టి మత్స్యరాజు నివాసంలో షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, స్థానిక టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడుకు మద్దతుగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమి పాలనలో ఏపీ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నేత కనిశెట్టి నాగరాజు, ఆళ్ల రామకృష్ణ, పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు,కనిశెట్టి ఈశ్వరరావు, పీలా రాజు, ఏసుబాబు, జనసేన వీర మహిళ శరగడం భాను, కాళ్ళ ఆదిబాబు, దొడ్డి అప్పలనాయుడు టిడిపి జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రూ 15 లక్షలు
# బీమా సౌకర్యం కల్పించాలి

### భీమిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డా .మోహన్ కుమార్



**భీమునిపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పలు జిల్లాల మండలాల్లో మారుమూల ప్రాంతాల నుండి నిరంతరం సమాచారాన్ని ప్రజలకు అందించే జర్నలిస్టుల జీవితాలకు భరోసా కల్పించే లక్ష్యంగా రూ 15 లక్షలు బీమా సౌకర్యాన్ని కల్పించాలని భీమిలి డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డా మోహన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకులు దూరని కారడివి చీమలు దూరని చిట్ట అడవులలో సైతం ఎండనక వాననక చలి అనకఏదో సాధించాలని ప్రజలకు సేవ చేయాలని గొప్ప వుద్దేశ్యం తో కడుపు చేత పట్టుకొని డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు రాక ఏజ్ బార్ అయ్యి సంసారం అనే సాగరాన్ని నిరంతరం ఈదుతూ ముందుకు వెళుతున్న జర్నలిస్టులకు ఏ సమయంలో ఎటు నుంచి ప్రమాదం వాటిల్లుతుందో తెలియని పరిస్థితి అధిగమించేందుకు ప్రభుత్వం బీమా సౌకర్యాన్ని కల్పిస్తే వారి కుటుంబానికి కొండంత అండగా ఉంటుందని వినమ్రతతో తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## 136 మంది విద్యార్థులకు
# ఏకలవ్యలో ప్రవేశం



**పాడేరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఐటిడి ఏ పరిధిలోని ఏకలవ్య కళాశాలలో 136 మంది విద్యార్దులకు ప్రవేశం కల్పించామని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుకు బుధవారం స్థానికి ఎపి ఆర్ కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ 85 మంది బాలురకు, 51 మంది బాలికలకు ఏకలవ్య కళాశాలలో ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహించి ఇంటర్మీడియట్ గ్రూపులలో ప్రవేశం కల్పించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ప్రిన్సిపాల్స్ ఎం.వి. రమణారావు, పి. ఎస్. ఎన్.మూర్తి, వై.పారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అవంతి 57వ జన్మదిన వేడుకలు

**భీమునిపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** భీమిలి వైసిపి పార్టీ కార్యాలయం లో నిరంతర ప్రజా సేవకుడైన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 57వ జన్మదిన వేడుకలు వైసిపి పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వైసిపి శ్రేణులు కేకు కటింగ్ చేసి తమ ప్రియతమ నేత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అవంతి జన్మదినం సందర్భంగా విశాఖ జిల్లా మైనారిటీ అద్యుక్షులు ముస్తఫా ఆర్థిక సౌజన్యం తో ఎస్. ఓ. ఎస్. అనాద బాలలకు నిత్య అవసర సరుకులు నాయకులు చేతులు మీదుగా అందజేశారు.రాజకీయం లో నైన, క్రీడల్లో అయిన, వ్యాపారంలో అయిన ఏ రంగం లో అయినా గెలుపు ఓటములు సహజం ఓటమి రాబోయే గెలుపు కి నాంది పడిలేచిన కెరటం లాంటి అవంతి జీవితం గెలుపైనా ఓటమైనా నాయకులు కార్యకర్తలు మేమంతా అవంతి తోనే మా రాజకీయ పయనం ఆయనతోనే ఉంటాం అని ఆయనే మా నాయకుడు అని నాయకులు, కార్యకర్తలు ముక్త కంఠంతో తెలిపారు.



# ఉన్నత చదువులతోనే సమాజం అభివృద్ధి

- సూపర్50 విద్యార్థులకు సన్మానం
- గిరిపుత్రులకు నగదు బహుమతి
- ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్



**పాడేరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఉన్నత చదువులతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్ స్పష్టం చేసారు.గిరిజన విద్యార్థులు గిరి శిఖరం అంత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఐటిడి ఏ ఆధ్వర్యంలో చదువే వెలుగు సూపర్ 50 లో ర్యాంకులు సాధించిన పది విద్యార్థులకు బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బోధనను సద్వినియోగం చేసుకుని 50 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించడంతో నాకల నెర వేరిందని తనే స్వయంగా పది రాసి మంచి మార్కులు సాధించినంత అనుభూతి చెందానని సంతోషం వ్యక్తం చేసారు. రాష్ట్రంలోనే పాడేరు ఐటిడిఏ పరిధిలోని విద్యార్థులు మంచి మార్కులను సాధించారని చెప్పారు. కష్టాలు ఉన్నాయని ఇక్కడితో వెనుతిరగకుండా ఇంటర్ డిగ్రీలో ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్ల వయస్సు వరకు కష్టపడి చదివితే 60 ఏళ్లు సుఖపడతారన్నారు. ప్రకృతి అన్నింటిని సిద్ధం చేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుల కృషి వలనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారనిఅన్నారు. సూపర్ 50 ని కొనసాగిస్తామని చెప్పారు. గిరిజన విద్యార్థులకు తగిన విధంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాలలో శిక్షణ పొంది బాలికలు 30 మందిలో 23 మంది బాలికలు, దిగు మోదాపుట్టు ఆశ్రమ పాఠశాలలో శిక్షణ పొందిన 20 మంది బాలురులో 13 మంది విశాఖపట్నం మారిక వలస కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్సులో ఇంటర్మీడియట్ లో చేరారని, మిగిలిన విద్యార్థులు పాలిటెక్నికల్ కళాశాలలో ప్రవేశం పొందారని చెప్పారు.

విద్యార్థులకు నగదు బహుమతులు యాభై మంది విద్యార్థుల్లో పది పరీక్షల్లో 585 మార్కులు సాధించిన కిల్లో ధార మణికి రూ.20 వేలు, 566 మార్కు పొందిన తిరుపతికి రూ.15 వేలు, 561 మార్కులు సాధించిన టి. హరిలాల్ ప్రసాద్ కు రూ. 10 వేలు నగదు బహుమతిని, మిగిలిన 47 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,500లు చొప్పున నగదు బహుమతిని, మెమెంటోలను అందజేసారు. విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించడానికి కృషి చేసి ఉత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయులను సాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండల రావు ఎటిడబ్ల్యూ ఓలు ఎల్. రజని, వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు టి. నాగేశ్వరరావు, జి. వి. వి. ప్రసాద్, ఎస్. సింహాచలం, ఆర్. ధర్మన్న, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణరంగంలో దూసుకుపోతున్న శ్రీ భూమి డెవలపర్స్

- మధ్యతరగతి వారికి అందుబాటు ధరల్లో వెంచర్లు
- సంస్థ ఎం.డి పట్నాల రామారావు

**విశాఖపట్నం, జూన్ 12, మేజర్‌న్యూస్:** నిర్మాణ రంగంలో కొత్తదనం సృష్టించాలనే ఆశయంతో 2015 సంవత్సరంలో ప్రారంభించిన శ్రీ భూమి డెవలపర్స్ ఉత్తరాంధ్రలో వేల ప్రాజెక్టులతో, వేల మందికి ఉద్యోగాలు కల్పించి అందరి సొంతింటి కల నెరవేర్చి, వేలాది కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందించి, స్థిరాస్తి రంగంలో తమదైన ముద్ర వేసుకుని 9 ఏళ్లు పూర్తి చేసుకుని 10వ ఏట అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా విశాఖ సిరిపురం దగ్గర ఉన్న చిల్డ్రన్స్ ఏరినాలో శ్రీ భూమి డెవలపర్స్ 9వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత పట్నాల రామారావు మాట్లాడుతూ మధ్యతరగతి వారికి కూడా అందుబాటు ధరల్లో వెంచర్లు అందుబాటులో ఉంటాయని ఇదే శ్రీ భూమి డెవలపర్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో, సంస్థ విజయాల్లో కీలకపాత్ర పోషించిన మార్కెటింగ్ టీమ్స్‌కి అవార్డులు ప్రధానం చేసి సత్కరించారు. అంతే కాకుండా ఇప్పటి వరకు శ్రీ భూమి డెవలపర్స్ చేపట్టిన, చేపట్టబోతున్న ప్రాజెక్టులను ఆదరిస్తున్న కొనుగోలు




దారులకు, వారి కుటుంబ సభ్యులకు, వ్యాపారంలో సహకరిస్తున్న వ్యాపార సహచరులకు, ఆర్కిటెక్టులకు, ఇంజనీర్లకు, పెట్టుబడిదారులకు, బ్యాంకర్లకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకంగా సంస్థ అధ్యక్షులు పట్నాల రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్నాల దేవ, శ్రీనివాస్, మూర్తి, రామారావు, శ్రీ భూమి డెవలపర్ సంస్థ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏఎమ్ఏఎల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం



**అనకాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఏ ఎం ఏ ఎల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ కార్యవర్గ సమావేశం బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు మాట్లాడుతూ కళాశాలకు నాక్ గ్రేడింగులో గుర్తింపు వచ్చే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని భావించారు. పూర్వ విద్యార్థుల సంఘ వార్షికోత్సవ వేడుకలను త్వరలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి వై.జగదీశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయ బాబు, పర్యవేక్షికరాలు పెంటకోట అనురాధ, కార్యవర్గ సభ్యులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, పద్మనాభుని రాజేశ్వరి ప్రసాద్, కొణతాల రామచంద్రరావు, బొత్స సాగర్, కోరిబిల్లి కన్నారావు, డాక్టర్ కె ఏ ఎస్ నాయుడు, ఐక్యు ఎ సి కన్వీనర్ నిరంజన్ కుమార్, అడిగర్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పీతల మూర్తి యాదవ్ ఇది మీకు తగునా?



**ఆరిలోవ, జూన్ 12, మేజర్‌న్యూస్:** అధికార్ల ఆదేశాలు అమలు చేయకపోవడంగాని, తమవిధులను నిర్వర్తించక పోవడం గాని చేస్తే కార్మికులకు పనిష్మెంట్ ఇస్తారు.కానీ తమవిధులను అధికార్ల ఆదేశాలు ప్రకారం ఆంధ్రాయూనివర్శిటీ రోడ్డు పైన తమ కార్యకర్త ఆవు తిరుగుతూ మొక్కలు,ట్రాఫిక్ కు అంతరాయం చేస్తే పట్టుకొని, 3 వేల ఫైన్ వేస్తే(కౌన్సిల్ తీర్మానం ప్రకారం) కార్మికులది తప్పట. తను చెప్పితే ఫైన్ వేయకుండా వదిలేయాలట.ప్రజాప్రతినిధి కి ఒక రూలు.ప్రజలకు ఒక రూలా? పిచ్చి కుక్కలను పట్టుకోవడం, పశువులను పట్టుకున్నప్పుడు అవి పొడిస్తే తీవ్రగాయాలు, పాములు పట్టుకున్నప్పుడు పాము కాట్లు, కుక్కలకు అన్నం వండి పెట్టడం, ఆపరేషన్లు, కుక్కల గబ్బుకంపు పీల్చడం,వాటి వెంట్రుకలు వూపిరి తిత్తులలోకి వెళ్లి అనారోగ్యం పాలవడం,పందుల షూటింగ్ లో ప్రమాదాల మధ్య రిస్కుతో పనిచేస్తున్న వీరిపైన జాలి లేకుండా పని నుండి నిలిపివేయాలని అధికార్ల పైన ఒత్తిడి చేసి, కక్ష బూనడం భావ్యం కాదు. విశాఖ నగరం 625 చ: కి.మీటర్ల విస్తీర్ణంలోని పనులకు కేవలం 53 మందితో పని యేలాఅవుతుంది? ప్రజలకు నాణ్యమైన మరిన్ని సేవలు అందివ్వడానికి సిబ్బందిని పెంచండి. అనారోగ్యం,రిస్కు పాలవుతున్న వెటర్నరీ కార్మికులకు జీ.ఓ.36 అమలుకు సహకరించాలని గౌ: కార్పొరేటర్ కి, అధికార్లకు విజ్ఞప్తి చేస్తున్నాము.

నిన్న,ఈరోజు మస్టర్ వేయకుండా ఇద్దరు కార్మికులను విధుల నుండి నిలిపి వేయడంతో మొత్తం కార్మికులు ఆఫీస్ గేటు వద్ద బైఠాయించారు.యూనియన్ గౌ" అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి,వర్కింగ్ జనరల్ సెక్రటరీ ముద్దాడ ప్రసాద్ రావు వెళ్లి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్క రించడంతో కార్మికులంతా విధులలోకి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో ఆరిలోవ సీఐటీయూ సెక్రటరీ నరేంద్రకుమార్, ఆఫీస్ బేరర్ శ్రావణ్, చంద్రశేఖర్,వెంకటరమణ, వెటర్నరీ సెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతరలో భాగస్వాములైన
# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### జిల్లా కలెక్టర్ విజయ సునీత



**పాడేరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు జరిగిన శ్రీ మొదకొండమ్మ అమ్మవారి జాతరలోభాగస్వాములైన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ధన్యవాదాలు తెలిపారు. అందరి సమిష్టి కృషితో అమ్మవారి జాతర నిర్విఘ్నంగా, ప్రశాంతంగా నిర్వహించామని అభినందించారు. జేసి భావన వసిష్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి తమ వంతు సహకారం అందించారని ముఖ్యంగా సబ్ కలెక్టర్ ఆ మూడు రోజులు రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి రక్తం సేకరించారని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు ఆలయ ప్రాంగణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో శక్తి వంచన లేకుండా కృషి చేసారని, పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత కల్పించి ఉత్సవాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడారని కొనియాడారు. అదేవిధంగా ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ బృందాలు ఉత్సాహంగా పని చేసి అమ్మవారి దర్శనం ప్రతి ఒక్కరికీ లభించేలా చర్యలు తీసుకున్నారని, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా నిర్వహించారని, బ్రహ్మ కుమారీస్ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా భక్తులకు సేవలు అందించారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. మీడియా ప్రతినిధులు ప్రతి అంశాన్ని కవర్ చేసి అందరి ప్రశంసలు పొందారని, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందారని అభినందించారు. జిల్లాలోని ప్రతి శాఖా వారికి అప్పగించిన విధులను అంకిత భావంతో నిర్వహించారని, ఆర్ టి సి అధికారులు ప్రత్యేక బస్సులు నడిపి అత్యధికంగా భక్తులు అమ్మవారి గుడికి చేరుకోవడంలో సహకరించారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాని కలెక్టర్ ప్రకటించారు.

# ఐటిడిఏపిఓకు ఘనంగా సత్కారం



**పాడేరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** గిరిజన విద్యార్థులు 10 పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి సూపర్ హిట్ సృష్టికర్త ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ ను ప్రధానోపాధ్యాయులు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రాజెక్టర్ వి అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ డిడి హాయ్ కొండలరావు, పలువురు ఏటిడబ్ల్యులను ప్రధానోపాధ్యాయులు సత్కరించారు.గత ఏడాది అక్టోబర్ ఆరో తేదీన117 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుండి పాఠశాలకు ముగ్గురు చొప్పున ఎంపిక చేసి రాత పరీక్ష నిర్వహించి ఉత్తమ మార్కులు సాధించిన50 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి ఉత్తమ మార్కులు సాధించడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇక మీదట సూపర్ 50 నీ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# దేవస్థానం పాలకమండలి రాజీనామాలు



**అనకాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** శ్రీ రమా సమేత సత్యన్నారాయణ స్వామి, శ్రీ సూర్యనారాయణ స్వామి - అనకాపల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్, ధర్మకర్తలు తమ పదవులకు బుధవారం రాజీనామా చేసారు. రాజీనామా పత్రాన్ని ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణకి సమర్పించారు. కర్రి మహాలక్ష్మీనాయుడు (చైర్మన్), ఆలయ ధర్మకర్తలు పెంటకోట అప్పలనాయుడు, విజ్జపు వాసు ముకుంద, మారిశెట్టి శ్రీను, తాడి నాగలక్ష్మి, తగరంపూడి నర్సింగరావు, మావుడూరి విద్యాసాగర్ తదితరులు రాజీనామా చేసారు. అనంతరం ఆలయ సిబ్బందికి చిరు కానుక గా వస్త్రాలు పెట్టి స్వీట్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలియ చేసారు. కాగా ధర్మకర్తల మండలి సేవలను ఆలయ సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో
# పార్క్ సెంటర్లో చల్లని మజ్జిగ పంపిణి



**అనకాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం వద్ద గల పరమేశ్వరి పార్క్ సెంటర్లో జనసేన పార్టీ 81వ డివిజన్ ఇన్చార్జి విల్లూరి హరి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ఏర్పడడం, ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం ఎంతో శుభపరిణామం అని, రానున్న రోజుల్లో రాష్ట్రం చల్లగా, సుభీక్షంగా టీడీపి, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం పాలన నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిమేర నాయుడు, పొలిమేర హనుమంతు, పొలమరసెట్టి చందు, పెంటకోట శివరాం, పెంట కోట కిరణ్, పొలిమేర దడేల్, కొణతాల శ్రీనివాసరావు, దొడ్డి జగదీష్, చదరం వెంకట్రావు, కర్రి కళ్యాణ్, మల్ల గణేష్, విల్లూరి సత్తిబాబు, బుద్ద విశ్వనాథం, బుద్ధ జోగి నాయుడు, బుద్ధ రాజా, బుద్ధ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు మున్సిపల్ వర్కర్ సాయం

**శ్రీకాకుళం టౌన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలోని కిల్లిపాలెం -2 లో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న కళ్యాణి సుహాసిని కుమార్తె యశోద అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతుంది. దాతలు కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా సమితి నాయకులు టి .తిరుపతిరావు, మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణ అప్పలరాజు, సహాయ కార్యదర్శి ఎన్ .పార్థసారథి, ఆర్ గణేష్, ముఖ్య సలహాదారు నల్లపెల్లి బాబురావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ జి .మణి, సోషల్ మీడియా ప్రతినిధి ఏ .రమణ, రామచంద్ర, సోగ్గాడు, సూర్య కళ తదితరులు వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు అందజేశారు.

## వైసిపి ప్రభుత్వం అరెస్ట్ చేసింది టిడిపి ప్రభుత్వంలో మంత్రి పదవి కట్టబెట్టింది ఏంటి ఈ మార్పు



పలాస/మందస, జూన్ 12, మేజర్‌న్యూస్: 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం రాగానే తెలుగుదేశం పార్టీ నాయకులకి టార్గెట్ చేస్తూ 2020 జూన్ 12వ తేదీన రోజు అచ్చెంనాయుడు అరెస్ట్ చేశారు కానీ అభివృద్ధి అంటే నచ్చని ప్రభుత్వం కాబట్టి ఈ కార్యక్రమం చేపట్టారు కానీ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల కోసం పుట్టిన ప్రభుత్వమని ప్రజల సంక్షేమ కోరే ఏకైక ప్రభుత్వం దేశం పార్టీని భావించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆయనకు మంత్రి పదవి కటపె ట్టారు ఆయన చేసిన సేవలు కోసం ప్రజలు ఓటుతో నిద్దరించారు దీనిపై అభివృ ద్ధికి తొలిమెట్టుగా భావించి భావించిన తెలుగుదేశం ప్రభుత్వం మంత్రి పదవికి శ్రీకారం చుట్టారు ఏది ఏమైనప్పటికీ ప్రజానీకం లో ఒకే మాట ఒకే తీరు ఒకే లాగా ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకు అంటే అభివృద్ధి చేసిన నాయకులకి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు తోడునీడగా ఉంటదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుస్తుంది ఈ ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడిపించే నాయకుడిగా తెలుగుదేశం పార్టీ మంత్రి కింజరపు అచ్చం నాయుడు అని చెప్పొచ్చు.

## సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంను వీక్షించిన అధికారులు

**- ఎంపీడీవో సూర్యనారాయణ, ఏవో అర్జునరావు, తదితరులు**
**- ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ ఈ డి తెరపై వీక్షించిన అధికారులు**



గరుగుబిల్లి, జూన్ 11, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబునాయుడు బుధవా రం ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో మండల అధికారులు ఎల్ ఈ డి తెరపై కార్యక్రమమును వీక్షించారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని ఉన్న ఎల్ ఈ డి తెరపై రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె సూర్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం పరిపాలన అధికారి నాలి అర్జునరావు, మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు, మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, తదితర అధికారులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది రవిరాంప్రసాద్, గులిపల్లి ప్రవీణ్ కుమార్, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, గంట రామినాయుడు, ఉపాధిహామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్, సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల, ఎం ఉమామహేశ్వరి, మరిశర్ల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


## ఉల్లిభద్ర పంచాయతీల్లో ముమ్మరంగా పారిశుధ్యం పనులు

**- సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వరరావుల ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులు**
**- పనులు పరిశీలించిన ఈ ఓ పి ఆర్ డి గోపాలరావు**



గరుగుబిల్లి, జూన్ 11, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో రెండవ విడత ముమ్మరంగా పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈమేర కు మండలపరిధిలోని ఉల్లి భద్ర గ్రామపంచాయతీలో పారిశుధ్యం పనులు గ్రామపంచా యతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పల పెదకోటీశ్వరరావుల ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈమేరకు గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లోని పూడికలను తొలగిస్తున్నారు. పక్కాకాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం ట్రాక్టర్లతో గ్రామం శివారుకు తరలిస్తున్నారు. ఈమేరకు కాలువల్లో పూడికలు తొలగించ డంతోపాటు గ్రామపం చాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుం దని గ్రామపంచాయతీ సర్పంచ్ దివ్యలక్ష్మి, గ్రామ పంచాయ తీ కార్యదర్శి పెదకోటేశ్వరరావు లు తెలిపారు. గ్రామపంచా యతీలో చేపడుతున్న పారిశుధ్యం పనులను మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు బుధవారం పరిశీలించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామపంచా యతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

## మూతబడిన డ్రైనేజీ కాలువలు



దుంబ్రిగుడ, జూన్ 12, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు మూతబడడంతో వర్షపు నీరు గ్రామంలో చొరబడడంతో ఆ ప్రాంతం గిరిజనులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నుంచి మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ ఉన్నప్పటికీ మధ్యలో డ్రైనేజీని మూసి వేయడంతో వర్షం వచ్చినప్పుడు వరద నీరు డ్రైనేజీ లేక గ్రామంలో ఇళ్లల్లో చొరబడుతుంది దీంతో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారు పంచాయతీ అధికారు లకు అనేకసార్లు విన్నవించిన డ్రైనేజీ కాలువలు పూడికతీతలను తీయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. రానున్న వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతామని వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి ఊతబడిన డ్రైనేజీని శుభ్రపరిచి వరుసపు నీరునను డ్రైనేజీ కాలువలు మళ్లించాలని ఆ గ్రామ గిరిజనులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆ ప్రాంత గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా మాజీ మంత్రి అవంతి జన్మదిన వేడుకలు



అనందపురం, జూన్ 12, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలంలో మజ్జి వెంకటరావు ఆధ్వర్యంలోమాజీ మంత్రి అవంతి జన్మదినాన్న, పురిష్కరించుకొని ఆనందపురం మండల నాయకులు కేక్ కటింగ్ చేసి అనంత రం మిఠాయిలు పం చుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, మరుపిల్ల చిన్నయ్య పాత్రుడు, చందక సూరిబాబు, కళింగ గంగరాజు, బంక శ్రీను, గంటా జగదీష్, గొలగాని కృష్ణ, దొంతల కనకరాజు, గుండు నానాజీ, కొంద్రోతు అప్పొలనారాయణ, పినిశెట్టి సింహాచలం నాయుడు, షిణగం దామోదర్, ఎర్ర అచ్చిబాబు, సువ్వాడ జగ్గారావు, కూరాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎంసెట్ ఫలితాలలో సత్తా చాటిన ఏలుదూటి శృతి



సాలూరు, జూన్ 12, మేజర్‌న్యూస్: 2024 సంవత్సరం జరిగే ఏపీ ఎంసెట్ పరీక్ష ఫలితాలలో సాలూరు పట్టణానికి చెందిన ఏలుదూటి శృతి అను విద్యార్థిని తన ప్రతిభను చూపించారు. ఏపీ ఎంసెట్ బి సి డి కేటగిరి విభాగంలో 314 వ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి న విద్యార్థిని ఏలుదూటి శృతి సి విశాఖపట్నం శ్రీ విశ్వ జూనియర్ కళాశాల డీన్ మరియు అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందించారు. సాలూరు పట్టణానికి చెందిన ఏలుదూటి సురేష్ రాజు, బలగ రాధల దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. వీరిలో కుమారుడు ఎలుదూటి రాహుల్ రాజ్ జాతీయస్థాయి నీట్ పరీక్షలలో ఉత్తమమైన ర్యాంకు సాధించి ప్రస్తుతం కాకినాడ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుతం అన్న బాటలోనే చెల్లెలు కూడా అన్నట్టు ఏలుదూటీ శృతి కూడా చిన్నప్పటినుండి వైద్యరంగంపై ఆసక్తి పెంచుకోవడంతో 2024 వ సంవత్సరం జాతీయ స్థాయి నీట్ పరీక్షలలో ఉత్తమైన మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీటు సంపాదించు కోవడంతో పాటు ఏపీ ఎంసెట్లో కూడా ఉత్తమమైన ర్యాంకును ఆమె చేజిక్కించుకుంది. ఎలుదూటి శృతి తండ్రి సురేష్ రాజు విశాఖ బీ హెచ్ పి వి ఈ ఎల్ కంపెనీలో మెల్ నర్స్ గా పనిచేస్తున్నారు. ఈమె తల్లి బలగ రాధ సాలూరు పట్నంలో స్థానిక రామ కాలనీలో అంగన్వాడి కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తూ, స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ గా ఉంటూ సామాజిక సేవలు అందిస్తూ పిల్లల్ని చక్కని నడవడికలో నడిపించి ఉన్నతమైన చదువులను చదివించాలనేదే ఆ తల్లి యొక్క లక్ష్యం. ఎలుదూటి శృతి ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు సాలూరులో రవీంద్ర భారతి పాఠశాలలో విద్యను అభ్యసించారు. అనంతరం ఇంటర్మీడియట్ కోర్సును విశాఖపట్నం శ్రీ విశ్వ జూనియర్ కళాశాలలో బైపిసి కోర్సులో జాయిన్ అయ్యి ఇంటర్మీడియట్ లో కూడా స్టేట్ ర్యాంకు సంపాదించడంతో ఆయా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అ ధ్యాపకులు ఆ విద్యార్థినికి ప్రశంస పత్రాలు అందజేసి అభినందనలు తెలియ జేశా రు. ఏపీ ఎంసెట్లో రాష్ట్ర స్థాయి ర్యాంకు రావడం పట్ల ఆమెను తల్లిదండ్రు లతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## తోటపల్లి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవికి రాజీనామా



**- చైర్మన్ సత్యనారాయణతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు రాజీనామా**
**- ఈవో వి వి సూర్యనారాయణకు రాజీనామా పత్రము అందజేత**

గరుగుబిల్లి, జూన్ 11, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, మరియు కోదండరామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ మద్రాపు సత్యనారా యణతో పాటు సభ్యులు బుధవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందిన నేపథ్యంలో తోటపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ సత్యనారాయణతో పాటు సభ్యులు రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రమును తోటపల్లి దేవస్థానం కార్యనిర్వా హణాధికారి వి వి సూర్యనారా యణకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవికి రాజీనామా చేసిన సత్యనారాయణతో పాటు సభ్యులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరాజయం చెందిన కారణంగా నైతిక బాధ్యత వహిస్తూ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యుల పదవులకు రాజీనామా చేశామని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం

**- ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు**
**- అధిక సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు**



గరుగుబిల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రావివలస గ్రామంలో శ్రీవీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్స వములను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆల య ప్రథమ వార్షికోత్సవం సందర్భం గా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజాకార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదే విధంగా శ్రీవీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలు రుగడ విశ్వనాథం, బుక్కూరు గణేష్, కొండూరు సోమేశ్వరరావు, రుగడ సురేష్, తదితరుల ఆధ్వర్యం లో నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా దాదాపు వెయ్యి మందికి పైబడి అన్నసమారాధన కార్యక్రమంను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు. ఈకార్యక్రమంలో గుంట్రేడ్డి సత్యనారా యణ, గుంట్రెడ్డి సురేష్ కుమార్, గుంట్రేడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో విలువైన వృక్ష సంపద మాయం




**- ప్రిన్సిపల్ తీరుపై అనుమానాలు**
**- ప్రభుత్వ ఆదాయానికి గండి**

పార్వతీపురం రూరల్, జూన్ 12, మేజర్‌న్యూస్: మండలంలో గల కస్తూరి బా బాలికల వసతి గృహ ఆవరణలో ఉన్నటువంటి విలువైన వృక్ష సంపద మాయమైంది. వేసవి సెలవులు ప్రకటించడంతో ఇదే అదునగా చూసి పాఠశాల ప్రిన్సిపాల్ ఈ ఘాతకానికి పాల్పడినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షల విలువ చేసి వివిధ జాతులకు చెందిన భారీ వృక్షాలు పాఠశాల ఆవరణలో ఉండేవి. వీటి నీడలో దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థిని తల్లితండ్రులు స్వేద తీరేవారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరి కంటపడకుండా నీలగిరి మొక్కలతో పాటు కొన్ని జాతి మొక్కలను నరికి అమ్మకాలు కూడా సాగించినట్లు ఆమెపై ఆరోపణలు వస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో వీటి ద్వారా సుమారు 70000 వరకు ఉంటుందని అంచనా. ఏదేమైనా వాస్తవ విషయాన్ని పరిశీలిస్తే పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలు ఎట్టి పరిస్థితుల్లో నరకడం వాటిని అమ్మకాలు సాగించడం చట్టరీత్యా నేరం. మొక్కల పెరుగుదల అనేది పాఠశాలకు ఇబ్బందికరంగా ఉన్న వాటిని తొలగించేందుకు అనేక నిబంధనలు ఉన్నాయి. తొలుత క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను మండల విద్యాశాఖ అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి అక్కడి నుంచి అనుమతులు వచ్చాక ఆ పత్రాలతో జతచేసి సంబంధిత అటవీశాఖ అధికారులకు లేఖ రాయాలి దాన్ని ఆధారంగా చేసుకుని అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మొక్కలను పరిశీలించి బహిరంగ మార్కెట్లో వాటి ధరను నిర్ణయిస్తారు ఆ తర్వాత స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలను నరికి బహిరంగ వేలం పాట వేయాలి. ఈ విధంగా వేలంపాటలో ఎవరైతే అధిక ధర ఇచ్చి మొక్కలను గుర్తించుకుంటారో వారికి ప్రభుత్వ పరంగా పత్రాలు ఇచ్చి వాటికి అమ్మకాలు చేయాలి ఇన్ని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ చేయకుండా కస్తూరిబా గాంధీ బాలికల అవస్థ గృహ ప్రిన్సిపాల్ రేఖ ఇష్టానుసారంగా వ్యవహరించి వృక్ష సంపదను అమ్ముకోవడమే కాకుండా నిబంధనలు కూడా మరవడంపై పలు అనుమానాలు నెలకొన్నవి. వేసవి సెలవుల్లో ఇదంతా ముగించేసి చేతికి మట్టి అంటన్నట్లు ఆమె వ్యవహరించారని తోటి ఉపాధ్యాయినులు అంటున్నారు. ఈమె చెప్పినవి నీతి వాక్యాలు చేసినవేమో చీకటి పనులని పలువురు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఏదేమైనా గ్రామానికి శివారు ప్రాంతంలో ఉండడంతో అక్కడ ఏం జరుగుతుందో తనకు తెలియడం లేదని కవిటి భద్ర గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయమై ఎంఈఓ సామల సింహాచలం కు వివరణ కోరగా పాఠశాల ఆవరణలో మొక్కలు అనుమతులు లేకుండా నరకడం చట్టరీత్యా నేరమని దీనిపై క్షేత్రస్థాయిలో దర్యాప్ చేసి వాస్తవాలను తెలుసుకుంటామన్నారు.

## రైతులకు వరివిత్తనాలు సరఫరాలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదు

### రైతుభరోసా సిబ్బందిని హెచ్చిరించిన ఎడిఎ విజయప్రసాదు



పద్మనాభం, జూన్ 12, మేజర్‌న్యూస్: రానున్న ఖరీఫ్ సీజన్ కు అవసరమైన వరి విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో అలత్వం వహిస్తే సహించేదు లేదని భీమిలి డివిజన్ వ్యవసాయ శాఖ ఎ డి ఎ .బి.విజయప్రసాదు రైతు భరోసా సిబ్బందిని హెచ్చిరించారు. బుధవారం పద్మనాభం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు భరోసా సిబ్బందికి విత్తనాలు సరఫరాకి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి రైతు భరోసా కేంద్రానికి చేరిన వరి విత్తనాలను ముందుస్తుగా మొలక నాటాలని, 80 శాతం మొలక వచ్చిన విత్తనాలను మాత్రమే రైతులకు సరఫరా చేయాలని ఆయన సూచించారు. అలాగే నకిలీ విత్తనాలను అమ్మిన ప్రైవేటు వ్యాపారుల పైన చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్యనారాయణరెడ్డి, ఎ.ఒ.చలం పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారంకు హాజరైన తెలుగుతమ్ముళ్లు



**- మండల టిడిపి కన్వీనర్ మధు, సుమన్, విజయవాంకుసము తదితరులు**
**- మండలం నుండి అధిక సంఖ్యలో తరలిన వెళ్లిన టిడిపి శ్రేణులు**

గరుగుబిల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, అధిక సంఖ్య లో హాజరయ్యారు. ఈమేరకు మండల నుండి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు, రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్), తెలుగుదేశం పార్టీ నాయకులు ముదిలి బాబువిజయవాంకు శము, పెద్దింటి పూర్ణచంద్రరావు, ఆర్నిపల్లి గంగాధరనాయుడు, గుంట్రేడ్డి అప్పలనా యుడు, అంబటి రామకృష్ణ, తదితరులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధం గా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలం నుండి బస్సుల్లో ఆయా గ్రామాల నుండి కండేన బలరాంనాయుడు, అక్కేన నారాయణరావు, నగిరెడ్డి పోలి నాయుడు, తంగుడు ఆనందరావు, జి రామారావు, తదితరులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొ న్నారు. మండలం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమంకు అధిక సంఖ్యలో నాయకులు, తరలివెళ్లడం జరిగిందని మండల టిడిపి కన్వీనర్ మధుసూదనరావు పేర్కొన్నారు.

## శ్రీకాకుళం జిల్లాలో ఎమ్మెల్సీ పదవి ఎవరికి

పలాస/మందస, జూన్ 12, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారం రావటానికి శ్రీకాకుళం జిల్లా కీలకైన జిల్లాగా భావిస్తారు ఈ జిల్లాలో ఏ పార్టీ అధిగ మెదడుతో గెలుస్తుందో ఆ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుంటారని చెప్పుకుంటారు 2019లో వైసిపి గెలుపుతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యారు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్సీ పదవి దువ్వాడ శ్రీనుకి అప్పగించారు రెండో ఎమ్మెల్సీ పరిధి ఇచ్చాపురానికి పరిమితం చేశారు అయితే 2024 లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీ తో గెలవడం తెలుగుదేశం నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి స్థానంలో నిలిచేరని చెప్పొచ్చు అయితే శ్రీకాకుళం జిల్లాకి జిల్లాని ఎమ్మెల్సీ పదవులు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పదవి క్యాటరింగ్తున్నట్టు సమాచారం పలాస నియోజకవర్గానికి ఒకటి రెండోది టెక్కలి నియోజకవర్గం అని తెలుస్తుంది.

## ఇవాళ ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం




పలాస/మందస, జూన్ 12, మేజర్‌న్యూస్: ఇవాళ ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం ప్రతి ఏడాది జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరే క దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల లో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈరోజే వేసవి సెలవులు తర్వాత స్కూల్స్ ప్రారంభమవుతాయి. చిన్నారులను పనిలో చేర్చ డానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త ఉద్యమానికి ఉత్ప్రేరకంగా పనిచేయడమే దీని లక్ష్యం.

## మంచినీటి బావుల్లో క్లోరినేషన్

**- మంచినీటి బావులు చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు**
**- పరిశీలించిన ఈ ఓ పి ఆర్ డి గోపాలరావు, కార్యదర్శి పెద కోటేశ్వరరావులు**



గరుగుబిల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామపం చాయతీల్లోని మంచినీటి బోరుబావుల్లో క్లోరినేషన్ చేసేందుకు అధికా రులు తగు చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీల్లోని మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేయడం జరు గుతుం దని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు తెలిపారు. ఉల్లిభద్ర గ్రామం లోని మంచినీటి బావిలో వైద్య సిబ్బంది ఆధ్వర్యం లో క్లోరినేషన్ చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు తెలిపా రు. అదేవిధంగా మంచినీటి బావులుతో పాటు బోరుబావుల సమీపంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నా రు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు మరడాన గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.


## పాఠ్యపుస్తకాలు పంపిణీకి చర్యలు

**- మండల విద్యాశాఖ అధికారి నాగభూషణరావు వెల్లడి**
**- విద్యాకానుక కిట్లు పంపిణీకి చర్యలు**



గరుగుబిల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్: పాఠశాలలు గురువారం నుండి పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యా కానుక కిట్లుతో పాటు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతు న్నామని మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో విద్యాకానుక కిట్లుతో పాటు పాఠ్యపుస్తకాలను పంపిణీకి సిద్ధం చేయడం జరిగిందన్నారు. పాఠశాలలు ప్రారం భరోజు అయిన గురువారం నుండి విద్యార్థులకు విద్యాకానుక కిట్లుతో పాటు పాఠ్య పుస్తకాలను అందజేయడం జరుగుతుందని ఈసందర్భంగా ఎం ఈ ఓ నాగభూషణరావు పేర్కొ న్నారు. విద్యాకానుక కింద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, షూ, బెల్ట్, బ్యాగు, యూనిఫారంలను తదితర సామా గ్రితో కూడిన కిట్లును పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## పద్మనాభంలో ఘనంగా మాజీ మంత్రి అవంతి జన్మదిన వేడుకలు



పద్మనాభం, జూన్ 12, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పద్మనాభం జంక్షను లో ఉన్న వైసీపీ కార్యాలయంలో బుదవారం ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి అవతి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వై.ఎస్.ఆర్.విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కేక్ ను రాంబాబు, జెడ్పీటీసీ గిరిబాబు కట్ చేసి వారితో పాటు పలువురు నాయకులు అవంతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తరువాత నాయకులను ఉద్దేశించి ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చూసి నిరాశపడవద్దని ఆయన కార్యకర్తలకు మనో ధైర్యం చెప్పారు. ఫలితాలు వెంటనే జరిగిన ఈ కార్యక్రమానికి అధిక మంది నాయకులు రావడం పద్మనాభం మండలంలో వైసీపీ బలం తగ్గలేదని బుజువైందని ఆయన అన్నారు. ప్రజా తీర్పునకు ఎవరైనా తలవంచాలని ఆయన అన్నారు. రానున్న రోజులలో ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారప్పుడు, పద్దు, సత్యనారాయణ, మురళీరాజు,ఆదిబాబు, ఈశ్వరరావు, నారాయణరావు, గోవింద్, ఎం.అప్పారావు, శ్రీను, సూరప్పుడు, పాల్గొన్నారు.

# కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ పదవికి చింతాడ రాజీనామా

## టెక్కలి డి ఆర్ ఓ కు పంపిన రాజీనామా పత్రం



**కొత్తూరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు కోపరేటివ్ సొసైటీ (పి ఏ సి యస్ ) అధ్యక్ష పదవికి చింతాడ సూర్యనారాయణ బుధవారం రాజీనామా చేశారు.ఎన్నికల్లో వైసీపీ పార్టీ పరాజయం పాలు కావడం తో నైతిక భాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. రాజీనామా పత్రం ఆమోదం కోసం సొసైటీ సి ఇ ఓ ద్వారా టెక్కలి డెప్యూటీ కోపరేటివ్ అధికారికి. పంపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత మూడు సంవత్సరాలు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా పనిచేసి సేవలు అందించారు. పాతపట్నం వైసీపీ అభ్యర్థి గా పోటీచేయడం తో ఆమె గెలుపు కోసం అహర్నిశలు కృచేసినా ఆమె పరాజయం పాలు కావడం తన పదవికి రాజీనామా చేశారు.

# బాడంగి విమానాశ్రయమునకు మహర్ధశ కల్పించండి



**బాడంగి, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమునకు కూత వేటు దూరంలోరెండవ ప్రపంచ యుద్ధ కాలంలో బ్రిటిష్ వారు నిర్మించిన సుమారుగా 200 ఎకరాలు ప్రాంగణంలో పాత విమానాశ్రయమును నిర్మించారు ఇప్పుడు కొత్తగా మన ఉత్తరాంధ్రకు చెందిన కె రామ్మోహన్ నాయుడు కేంద్ర విమాన యాన మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇప్పుడిప్పుడే భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి దేశంగా అడుగులు ముందుకు వేస్తుంది ఇలాంటి సమయంలో మన రామ మోహన్ రావు నాయుడు కేంద్ర పౌరా విమానయానం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడం దేశాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది విజయనగరం జిల్లాలోభోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు దానికి అనుసంధానంగా బాడంగి పాత విమానాశ్రయం రన్వే కు మోక్షం కల్పిస్తారని బాడంగి బొబ్బిలి తదితర మండలాల్లో ప్రజలు ఆశిస్తున్నారుముఖ్యంగా దీనిని అభివృద్ధి చేయడం ద్వారా శ్రీకాకుళం విజయనగరం జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సౌలభ్యంగా ఉంటుందని కావున ఈయన ఆయంలోనే బాడంగి పురాతన విమాన రన్వేకు మోక్షం కలగాలని ప్రజలు కోరుకుంటున్నారు ముందుగా బాడంగి పురాతన విమానాశ్రయం రన్వే నుంచి చిన్నపాటి విమానాలు నిత్యం తిరుపతికి శ్రీకాకుళం విశాఖ జిల్లాకు ఒరిస్సా రాష్ట్రంలో పలు జిల్లాలకువచ్చి పోయేలా ప్రక్క జిల్లాకు చెందినకొత్త కేంద్రమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు విమాన ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు 2014 వ సంవత్సరంలో అశోక్ గజపతి రాజు ఆధ్వర్యంలో బాడంగి పాత విమానాశ్రయ రన్ వే విమానాలు మరమ్మత్తులు మరియు విడిభాగాలు నిల్వ కేంద్రాలుగా మోక్షం కలిగించడానికినిర్ణయం తీసుకున్నారు దానిని ఉత్తరాంధ్రకు చెందిన కొత్త కేంద్రమంత్రి తప్పనిసరిగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# చీకటి పేట లో బోరు మరమత్తులు



**తెర్లాం, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చీకటిపేట గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి తాగు నీటి బోరు చెడిపోవడం వలన మంచినీటికి కటకటలాడారు .ఎట్టకేలకు బోరు మెకానిక్ రావడంతో ఆ బోరు మరమ్మత్తులు చేపట్టి తాగునీటికి ఇబ్బందుల లేకుండా చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన తాగునీటి బోరు మరమ్మత్తులు చేయడం వలన తాగునీటి కొరత తీరిందని ఆ గ్రామ మహిళ లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం లైవ్



**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం లైవ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డ్వాక్రా మహిళలు హాజరయ్యారు. చంద్రబాబు నాయుడుతో పాటు ఇతర మంత్రుల ప్రమాణ స్వీకారం మహిళలు ఆసక్తికరంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుజీరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కాశి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద కుటుంబాలకు భగత్ సింగ్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**కొత్తూరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న మూడు కుటుంబాలను మండల కేంద్రంగా పనిచేస్తున్న భగత్సింగ్ ట్రస్ట్ ఆర్థిక సహాయం చేసి ఆదుకొంది. సేవా కార్యక్రమాలు చేస్తున్న భగత్ సింగ్ ట్రస్ట్ కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో వృత్తిరీత్యా టైలరింగ్ చేస్తున్న పెనుగొండ అప్పన్న అనే వ్యక్తి కి ఇటీవల పక్షవాతం రావడం తో అనారోగ్యం తో ఇంటికే పరిమితమాయ్యాడు. కుటుంబ పోషణం గడవక కుటుంబం అనేక ఇబ్బందులు పడుతుతున్నారు.ఆర్థిక ఇబ్బందులు భగత్ సింగ్ ట్రస్ట్ దృష్టి కి రావడం తో ఇంటికి వెళ్లి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గొట్టిపల్లి గ్రామానికి చెందిన గొర్లె రమేష్ అనే వ్యక్తి గూనభద్ర గ్రామం లో వి ఆర్వో పనిచేస్తూ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందాడు.రమేష్ కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అనారోగ్యం బారిన పడిన ఆయన సుమారు ఏడాది కాలం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చికిత్స పొందుతున్న సమయం లో మండలంలో పనిచేస్తున్న వీఆర్వో లు కొంత ఆర్థిక సహాయం చేశారు. రమేష్ మృతి తో పెద్ద దిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి భగత్ సింగ్ ట్రస్ట్ 20 వేలు రూపాయలు ఆ కుటుంబానికి అంద జేసింది. పారాపురం గ్రామానికి చెందిన లిమ్మక రామారావు డ్రైవింగ్ చేస్తూ కుటుంబ పోషణ చేసు కొంటూ జీవనం సాగిస్తున్నాడు.రామారావుకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్, మరియు కేన్సర్ బారిన పడ్డారు. చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేకపోవడం తో చికిత్స కోసం ట్రస్ట్ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు రావికమతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** రావికమతం తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని నర్సీపట్నం ట్రాన్స్కో డిఇ రామకృష్ణారావు, స్థానిక ఏ ఈ నందన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ఫార్మర్ పనులు ఉన్నందున గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు. నేడు రావికమతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం.. కూటమి కార్యకర్తల సంబరాలు



**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం పురస్కరించుకొని మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం స్థానిక రామాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గెంజి మోది నాయుడు, గెంజి సూర్యనారాయణ, వేపాడ నాగేశ్వరరావు, జనసేన పార్టీకి చెందిన గెంజి శీను, టి. సూరిబాబు, భారతీయ జనతా పార్టీకి చెందిన వీరమల్ల శ్రీనివాసరావు తదితరులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సూపర్ సర్పంచ్ మోది నాయుడు, గొంప ఎంపీటీసీ సూర్యనారాయణ లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలవుతాయని భరోసా ఇచ్చారు. అభివృద్ధి, ఉపాధి,సంక్షేమం కూడ పరుగులు పెడతయన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్ :** తీర్థయాత్రకు వెళుతూ మే 16న గాయపడ్డ రోడ్డు ప్రమాద బాధితులకు పీపుల్స్ హెల్ప్ గ్రూపు కు ఫోన్ పే ద్వారా అందిన ఆర్థిక సహాయాన్ని తహసీల్దార్ రమణారావు బాధిత కుటుంబానికి అందజేశారు. మండలంలో దొండపూడి గ్రామానికి చెందిన ఓకే కుటుంబం ఎస్ శ్రీను,వరలక్ష్మి, రామ నాయుడు గొప్ప కాదు లక్ష్మి గంజి వెంకటలక్ష్మి గంజి అన్నపూర్ణ గూడెపు భార్గవి లు తీర్థయాత్రలకు వెళుతూ ఏలూరు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. దినసరి కూలీలు అయిన మీరు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో ఇంటికే పరిమితమయ్యారు. వీరి దుస్థితిని పీపుల్స్ హెల్ప్ గ్రూప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా 25 వేల రూపాయలు చందా పోగు అయింది. దీనిని బయట కుటుంబానికి తాసిల్దార్ రమ్మన్నారు అందజేశారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ దివ్యంగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు గెంజి శ్రీను రావికమతం విఆర్వో మూర్తి పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి గా చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన అధికారులు ప్రజలు

**లక్కవరపుకోట, జూన్ 12, మేజర్‌న్యూస్:**బుధవారం అమరావతి లో జరిగిన నారా చంద్రబాబు ప్రమాణ స్వీకరమహెూత్సవాన్ని ఎల్ కోట మండల కేంద్రం లో భద్రమహాంకాళీ టెంపుల్ దగ్గర గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బారీ స్క్రీన్ లో ఎంపీడీఓ రూపేష్ అద్వర్యం లో అధికారులు ప్రజలు టీడీపీ నాయకులూ కార్యకర్తలు జనసేనా అభిమానులు వీక్షించారు నేను నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అనే మాట వినబడగానే కరతాళధ్వనులు తో అభిమానులు హర్షం వ్యక్తం చేయగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్బంగా పవన్ అభిమానులు కూడా చెప్పటల్తో సంతోషం వ్యక్తం చేసారు ప్రధానమంత్రి మోడీ అమితాషా ఇతర పెద్ద నాయకులూ పాల్గొన్న సభను చుస్తే కేంద్రప్రభుత్వం మొత్తం ఇక్కడే వుంది అన్నట్లు అనిపించింది తమ తమ నాయకుల ప్రమా ణ స్వీకారాన్ని దగ్గర వుండి చూడాలి అనే తపనతో రాష్ట్రము మొత్తం నుంచి టీడీపీ జనసేన బి జేపీ నాయకులూ అభిమానులు అమరావతి కి పయన మయ్యారు దీంతో సభాప్రాగణం ప్రజలతో కిక్కిరిసి పోయింధీ ఎల్ కోట నుంచి కూడా అనేక మంది బస్సులలో స్వంత వాహనాలలో ప్రమాణ స్వీకారాన్ని చూసేందుకు తరలి వెళ్లారు ఏది ఏమైనా అత్యంత నమ్మకము తో అత్యంత మెజారిటీ ఇచ్చి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారు మరి ప్రజలకు నాయకులూ ఇచ్చిన హామీలను ఎంత వరకు నెరవేర్చి ప్రజల మన్ననలు పొందుతారో వేచి చూడాలి.

# గర్భిణీలకు వైద్య పరీక్షలు



**సంతబొమ్మాళి, జూన్ 12, మేజర్‌న్యూస్:** గర్భిణులు వైద్యుల సలహాలు పాటించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యంగా ఉంటారని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నందిని పేర్కొన్నారు. బుధవారం నౌపడ ప్రభుత్వ ఆసుపత్రిలో జెమ్స్ ఆధ్వర్యంలో 47 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని గర్భిణులు పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, తీసుకోవలసిన పౌష్టికాహారం గర్భిణులకు తెలిపారు. అలాగే సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెమ్స్ ఆధ్వర్యంలో 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నౌపడ వైద్యాధికారిణి ఓ.పరిమళ, సంతబొమ్మాళి వైద్యాధికారిణులు డాక్టర్ సంధ్యారాణి శివరంజని , జెమ్స్ వైద్యాధికారిణులు గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ మాలతి, మేనేజర్ చిన్నారావు, ఏరియా మేనేజర్ అప్పన్న, పీఆర్ఓ రమేష్ బాబు, వైద్య సిబ్బంది , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ మొక్కు తీర్చుకొన్న లోతుగెడ్డ



**కొత్తూరు, జూన్ 12, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్రాలకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని విజయవాడ కకనక దుర్గ అమ్మవారికి మొక్కిన కోర్కెలు తీర్చినందుకు దేశంనేత లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు బుధవారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించు కొన్నారు .రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సూపరిపాలన అంద జేసే మనోధైర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో సహా పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు కు ఇవ్వాలని కోరినట్లు వారు తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో యంపి గా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గా గోవిందరావు గెలవాలని, వీరితో పాటు రాష్ట్ర ప్రజానీకానికి మంచి పాలన అందించేందుకు ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు అవ్వాలని, విజయవాడ కనకదుర్గ అమ్మ వారిని మొక్కినట్లుతెలిపారు.అందువలన బుధవారం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నట్లు తెలిపారు. అమ్మవారిని దర్శించుకొన్న వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, రిగేటి కన్నయ్య స్వామి, కోయిలాపు సంజీవరావు, పడాల వెంకట క్రిష్ణ, మెండ సుదర్శనరావు తదితరులు ఉన్నారు.

# వరి విత్తనాలు కోసం రైతులు నమోదు చేసుకోవాలి

**తెర్లాం, జూన్ 12, మేజర్‌న్యూస్:** వరి విత్తనాలు కోసం రైతులు తమ పేర్లు నమొదుచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి అఖిల ఒక ప్రకటనలో తెలిపారు. వి. చిన్నయ్య పేట సచివాలయం పరిధిలో గల రైతు భరోసా కేంద్రానికి వచ్చి రైతులు తమ అధారు.కార్డ్ ఫోన్ నెంబర్ తో వచ్చి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలి అని ఆమె అన్నారు. 1121వరి రకం ?.910 రూపాయలు. 1064 రకం 910 శ్రీకాకుళం సన్నాలు ?970 సోనామసూరి 850 సాంబ మసూరి. 810 స్వర్ణ మసూరి 910 రూపాయలు రాయితీ పై అంది%శీ% చడం జరుగుతుందని తెలిపారు. కావల్సిన రైతులు సొమ్ము చెల్లించి రశీదు పొందాలని ఆమె వివరించారు.


# ప్రతి శుక్రవారం విధిగా ఫ్రైడే పాటించాలి

## వైద్యాధికారిణి సురేఖ



**రావికమతం, జూన్ 12, మేజర్‌న్యూస్:** దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ పిలుపునిచ్చారు. మలేరియా మాసోత్సవాలు లో భాగంగా ఆరోగ్య కేంద్ర పరిధిలో ధర్మవరం, తాటిపర్తి గ్రామాలలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి సురేఖ మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, రోగాలకు ప్రజలు గురవుతున్నారు . వీటి నివారణకు ప్రతి శుక్రవారం ఇంటిలో నీటితో ఉన్న గిన్నెలు, డ్రమ్ములులో నీరు పారబోసి బోర్లించాలని సూచించారు. అలాగే దోమతెరల మధ్య నిద్రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి రజని, హెల్త్ సూపర్వైజర్ పాతాళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి కల్యాణం మండపం లో చంద్రబాబు ప్రమాణస్వీకారం వీక్షించిన ప్రజలు



**బాడంగి, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో ప్రజలు అధికారులు బాడంగి స్వామి కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమమును టెలివిజన్ ద్వారా వీక్షించారు ప్రజలంతా ఆనందంతో చప్పట్లు విజిల్ తో కోలాహలంగా పండగ వాతావరణం లో ఈ కార్యక్రమం ను వీక్షించారు.

# వైయస్సార్ విగ్రహం ధ్వంసం



**సంతబొమ్మాళి, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో ఆర్. హెచ్ పురం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని వేక్తిలు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ధ్వంసం చేసి ముళ్లపదల్లో పడేశారు. దీనిపై వైసీపీ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించారు. దీనిపై జిల్లా కలెక్టర్కు , ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు కోరుతున్నారు.

# మాడుగులలో కూటమి శ్రేణుల సంబరాలు



**మాడుగుల, జూన్ 12, మేజర్‌న్యూస్:** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం వేడుకలు మాడుగులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుప్పాల అప్పలరాజు, బిజెపి నాయకులు దంగేటి సూర్యారావు, జనసేన నాయకులు రొబ్బ మహేష్‌తో పాటు వడ్డాది రంజిత్ వర్మ, పి.సూర్యనారాయణవర్మ, ఢిల్లీ నానాజీ, పుప్పాల రమేష్, మండల సతీష్, గౌరీపట్టపు జగన్నాధరావు, బి.పైడినాయుడు, కొట్నాల త్రినాథ్, మరువాడ ఈశ్వరరావు, జన్నపల్లి రమేష్, వత్తల ప్రకాష్, ఎస్వీ కొండలరావు, మండల వాసు, ఊడి అప్పారావు, పుట్టా నానాజీ పాల్గొన్నారు.

# విద్యార్థులకు కిట్లను సకాలంలో అందజేయాలి

## విద్యాశాఖ అధికారి సిబ్బందికి ఆర్జెడి దిశ నిర్దేశం



**పూసపాటిరేగ, జూన్ 12, మేజర్‌న్యూస్:** : పూసపాటిరేగలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యా కానుకలను విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ( ఆర్జెడి) బి విజయభాస్కర్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యా కానుకలు ఎలా సద్వినియోగం చేశారన్న దానిపై పరిశీలించి రికార్డులను కూడా సరి చూశారు. ఈ సందర్భంగా ఆర్జెడి విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల పున ప్రారంభం రోజునే పాఠ్యపుస్కాలతో పాటు వారికి సంబంధించిన షూస్, టై వంటి వాటిని సకాలంలో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ కూడా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు రాజ్ కుమార్, పాపి నాయుడు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా గ్రామీణ రహదారులు



**గొలుగొండ, జూన్ 12, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం పల్లాపూరు, పాతకృష్ణదేవిపేట, ఏఎల్ పురం, రామచంద్రపురం, కొంగసింగి, లింగంపేట, చోద్యం తదితర గ్రామాల తారురోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఇప్పటికే గోతులు పడిన రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు మరింత పెద్దవి అయ్యాయి. ఈ గోతుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోతుల వద్ద వాహనదారుల ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఈ రహదారి గోతులు పూడ్చాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన కూటమి సంబరాలు



**కే .కోటపాడు, జూన్ 12, మేజర్‌న్యూస్:** కే కోటపాడు లో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కే కోటపాడు మాజీ సర్పంచ్ దోకల నరసింహమూర్తి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి , టిడిపి, జనసేన, కూటమి పాలనలో ఏపీ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దోకుల నరసింహమూర్తి బిజెపి, టిడిపి, జనసేన, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా విందు పసందు

## రిలవలస సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు ఎల్సిడి స్క్రీన్ లో ఏర్పాటు

**పూసపాటిరేగ, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని రెల్లివలస పంచాయతీలో సర్పంచు ఇజ్జురోతు అప్పలరాజు, తెదేపా నాయకుడు ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో మాంసాహారంతో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం భారీగా నిర్వహించారు. ఎన్డీఏ కూటమి తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పంచాయతీలో ఉన్న వారందరికీ గొర్రెపోతుల కొట్టు మరి మాంసాహారం తో కూడిన అన్నదానాన్ని భారీగా నిర్వహించారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమ సభ స్థలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించే విధంగా ఎల్సిడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందని, ఇదే ఆనందంగా పండగ వాతావరణం గా భావించి భార్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెదేపా నాయకుడు, సర్పంచ్ ప్రతినిధి ఇజ్జురోతు ఈశ్వరరావు స్పష్టం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పూసపాటిరేగ, జూన్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు చెట్లు కొమ్మల నరికివేత కారణంగా విద్యుత్ సరఫరాను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ విజయనగరం సబ్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సురేష్ బాబు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కుమిలితోపాటు బొర్రవానిపాలెం, చల్లవాని తోట, రిలీవలస, కొండ గుడ్డి గ్రామాలకు సరఫరా ఉండని కారణంగా ఆయా గ్రామాలకు చెందిన వారు గమనించాలని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో సురేష్ బాబు పేర్కొన్నారు.

## విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ

### ఏవో ఎల్ వై కాంతమ్మ



**దేవరాపల్లి, జూన్ 12, మేజర్ న్యూస్:** దేవరాపల్లి మండలం లో ఉన్న లైసెన్స్ విత్తన దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దేవరాపల్లి గ్రోమోర్ షాపులో రికార్డులను తనిఖీ చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ విత్తనాలను తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్ ను క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ కు పంపడం జరుగుతుందన్నారు. ప్రైవేటు ప్రభుత్వ దుకాణ యజమానులు రైతులకు తెలిసేలా షాప్ బయట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతులు 100 గింజలు తీసుకుని మలకశాతం కట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్ ఉన్నారు.

## సీఎం చంద్రబాబు హామీలు నెరవేర్చాలని వినతి




**అరకులోయ, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) విజ్ఞప్తి చేసింది. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీనియర్ నాయకుడు తాంగుల. చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వర రావు మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని అరుకు గ్రామ ముఖ ద్వారంలో నిర్వహించిన బహిరంగ సభలో గిరిజనులకు చంద్రబాబు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని వి.మహేశ్వర రావు కోరారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని, నిరుద్యోగ సమస్యను పారద్రోలాలని, గిరిజనుల ఉన్నత విద్యాభ్యాసం కోసం విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని, వైద్య రంగానికి పెద్ద పీట వేసి గిరిజన ప్రాంతంలో ప్రత్యేక ఆసుపత్రులను నెలకొల్పాలని, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చి రైతులను ప్రోత్సహించాలని, రహదారులు, నీటి సౌకర్యం లేక గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం చేపట్టాలని, గిరిజన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు ఎం.ధర్మారావు, పి.దేముడు, కె.రఘునాథ్, ఎం.బాబురావు, కృష్ణ, సురేష్, ఆనంద్, రాజు, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం చంద్రబాబుపై పెల్లుబికిన అభిమానం



**వంగర, జూన్ 12, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకరణ ప్రభుత్వంను వంగర మండల కేంద్రంలో గల రైతు ఉత్తత్తి దారుల కార్యాలయంలో టీడీపీ శ్రేణులు అభిమానులు టివీల్లో నేరుగా ప్రమాణ స్వీకర కార్యక్రమాన్ని నేరుగా చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో అన్ని మండలాల్లో కొత్త ప్రభుత్వరొ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రతీ మండల కేంద్రంలోఏర్పాటు చేయాలని జిల్లా అధికారులు ఎంపిడిఓ లకు అదేశాలు జారీ చేయటంతో వంగర ఎంపిడిఓ సాల్మాన్ రాజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం రిలే ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో ఇక్కడ టీవీ ఏర్పాటు చేసి నూతన చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆనందిం ఎచారు.ఆంధ్రప్రదేశు ్మఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నేడు ప్రమాణస్వీకారం చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనకు ముగింపు పడి నవ్యాంధ్ర సారధిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వేళ ప్రజలు చంద్రబాబు పట్ల తమకున్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకుంటున్నారు. గన్నవరం ఎయిర్పోర్ట్ సమీపంలోని కేసరపల్లిలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో అత్యంత ఘనంగా జరిగింది. చంద్రబాబుపై అభిమానం దాదాపు రెండువందల మంది సభా ప్రాంగణంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించారు. చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో జయజయ ధ్వానాలు చేశారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం వేళ వినూత్నంగా మహిళలుచంద్రబాబుకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జండాలను కట్టి జై చంద్రబాబు, జై తెలుగుదేశం నినాదాలతో సందడి చేశారు. చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం కావడంతో మళ్లీ తమకు ఉపాధి లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజక వర్గ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ, వంగర గ్రామానికి చెందిన టీడీపీ అభిమాన మహిళలు హాజరయ్యారు.

## అరకులోయలో విద్యా సామాగ్రి పంపిణీ ప్రారంభం



**అరకులోయ, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అరకులోయ మండలంలో విద్యా సామాగ్రి పంపిణీ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ 1,2 అధికారులు టి. మోహన్ రావు, పి.భారతిరత్నం ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థినీ,విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేయాలని సూచిస్తూ మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులందరికీ పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, బూట్లు, యూనిఫామ్ వంటివి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి ఏటా పంపిణీ చేసిన విధంగానే అదే ప్రాతిపదికన ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యా సామాగ్రిని ఆయా పాఠశాలలకు అందజేసే కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. సార్వత్రిక ఎన్నికల హడావుడిలో అనుకున్న దానికంటే స్టూడెంట్ కిట్ మొదటి విడత కింద కాస్త తక్కువగా రావడంతో వచ్చిన దాన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇక్కడి మండల విద్యాశాఖ కార్యాలయ స్టాక్ పాయింట్ కు నూరుశాతం యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, బూట్లు, బెల్టులు, బ్యాగులు తదితర విద్యా సామాగ్రి రావలసి ఉండగా అతి తక్కువ శాతం రావడంతో కాసింత ఇబ్బందికర పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ నెల 13వ తేదీ గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బడికి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్, రమేష్, శ్యాంసుందర్, బలరాం, మాణిక్యం, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, కామేశ్వర రావు, ప్రకాశరావు, గంగరాజు పాల్గొన్నారు.

## సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

- రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంధ్యారాణి
- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి కన్వీనర్ మధు, రాంబాబు, సుమన్, విజయవాంకుసము




**గరుగుబిల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మంత్రి వర్యులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సాలూరు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మడి సంధ్యారాణికి మండల టిడిపి నాయకులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గుమ్మడి సంధ్యారాణిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధు సూదనరావుతో పాటు, తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి తవిటినాయుడు (రాంబాబు) ,ముదిలిబాబు విజయ వాంకుసము, కోట భరత్ కుమార్ (సుమన్), ఆర్నిపల్లి గంగాధరనాయుడు, వావిలపల్లి దివాకర్, అంబటి రామకృష్ణ, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మరడ సింహాచలంనాయుడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గుమ్మడి సంధ్యారాణికి శుభా కాంక్షలు తెలియజేశారు.

## పూడికతీత పనులను పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్



**విజయనగరం టౌన్, జూన్ 12, మేజర్‌న్యూస్:** నగరంలో వివిధ ప్రాంతాలలో చేపట్టిన పూడికతీత పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు ఈరోజు పరిశీలించారు. సర్కిళ్ల వారీగా నిర్దేశించిన పూడికతీత కార్యక్రమాలను జరుగుతున్న తీరును గమనించి అవసరమైన సూచనలు సలహాలను ఇచ్చారు. కే ఎల్ పురం, కంటోన్మెంట్, కణపాక తదితర ప్రాంతాలలో పర్యటించారు.ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను జెసిబిల సహాయంతో తొలగించి వేస్తున్నారు. చిన్నచిన్న కాలువల్లో ఉన్న పూడికలను బాబ్ కార్ట్ ల సహాయంతో తొలగించి వేస్తున్నారు. యంత్రాలు వెళ్లలేని చిన్నచిన్న సందులలో ప్రత్యేక పారిశుధ్య పనివారలతో కాలువల్లో పూడికితీత లను తీయిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎంఎం నాయుడు మాట్లాడుతూ వర్షాలు కురిసే సమయంలో ప్రధాన కాలువల్లో వర్షపు నీరు సజావుగా ప్రవహించే విధంగా ఉండాలన్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లను ఇప్పటి నుంచే పూర్తి చేయాలని చెప్పారు. ప్రధాన కాలువల్లో పూడ కితీత పనులను ముమ్మరం చేస్తున్నామన్నారు. అవసరమైతే మరింత మంది సిబ్బం దిని ఏర్పాటు చేసి చెత్తాచెద్దారాలను తొలగించే కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు. నగరంలో ఎక్కడ వర్షపు నీరు నిలవ లేకుండా నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. అయితే ప్రజలు కూడా సహకరించి కాలువల్లో చెత్తాచెదారాలు వేయకుండా నిర్దేశిత డస్ట్ బిన్ లో మాత్రమే చెత్తలను వేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు, దుకాణాలలో వ్యర్థాలను కాలువల్లో వేస్తున్నట్లు తాము గమనించామని చెప్పారు. అటువంటి చర్యలను మానుకోవాలని లేకుంటే జరిమానాలు తప్పవని స్పష్టం చేశారు.

## విజయనగరం జిల్లాకు మంత్రివర్గంలో కొండపల్లి స్థానం



**వంగర, జూన్ 13, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాకు సంబం దించి గజపతి నగరం శాసన సభ్యులు కొండ పల్లి శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో బుధవారం నాడు చోటు కల్పించారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మొదటి సారి గజపతి నగరం నియోజక వర్గం ఎం ఎల్ ఏ గా గెలుపొందిన కొండపల్లి శ్రీనివాస్ అవ కాశం దక్కింది. కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం జిల్లా గజపతినగరం శాసనసభ్యుడు,రాష్ట్ర క్యాబినెట్ మంత్రి, వాణిజ్యవేత్త, సాఫ్ట్ వేర్ నిపుణులు, సంఘసేవకుడు. 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో గజపతినగరం శాసనసభా స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కొండపల్లి శ్రీనివాస్ 1982 ఏప్రిల్ 13న కొండపల్లి కొండలరావు, సుశీల దంపతులకు జన్మించారు. శ్రీనివాస్ భార్య లక్ష్మి సింధు. కుమారుడు విహాన్, కుమార్తె మేధ. శ్రీనివాస్ గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జా తీయ స్థాయికి ఎదిగి సాఫ్ట్ వేర్ నిపుణుడిగా పేరొందారు. తన వృత్తిలో భాగంగా అనేక దేశాలు తిరిగినా జన్మభూమికి సేవ చేయాలనే తలంపుతో అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తన కుటుంబ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు.కొండపల్లి శ్రీనివాస్, రాజకీయ నాయకులు, వాణిజ్యవేత్త. గ్రామీణ స్థాయి నుంచి సాఫ్ట్ వేర్ నిపుణుడిగా తయారయ్యారు. శ్రీనివాస్ ప్రాథమిక విద్యా భ్యాసం విజయనగరం, అరకు ప్రాంతాల్లో సెయింట్ జోసఫ్ స్కూలులో సాగింది. ఇంటర్మీడియట్ విశాఖలోని విజ్ఞాన్ విద్యాసంస్థలో చదివారు. జి.ఎం.ఆర్. ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ (కంప్యూటర్స్ ) చదివారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి ఇండియానా రాష్ట్రంలోని ప్రఖ్యాత బాల్ స్టేట్ యూనివర్సిటీలోకంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీ చేశారు. శ్రీనివాస్ ఆ తరువాత వెనక్కి తిరిగి చూడలేదు. అమెరికాలో స్థిరపడి ఒరాకిల్ సంస్థలో ఇ.ఆర్.పి. సొల్యూషన్స్ విభాగంలో సుధీర్ఘ కాలం సాఫ్ట్ వేర్ నిపుణుడిగా భాద్యతలు నిర్వర్తించారు. పరిశ్రమలు, విద్యుతుద్పాదన, హెూటళ్ళు, బ్యాంకింగ్, ఎయిర్ లైన్స్, ఇన్సూరెన్స్ వంటి రంగాల్లో సాఫ్ట్ వేర్ సేవలను అందించారు. ఈ క్రమంలో ఐబిఎమ్, హెచ్.పి, విప్రో వంటి 500 పైగా అంతర్జాతీయ సంస్థలతో కలిసిపనిచేసారు. ఈ వృత్తి పనిలో భాగంగా శ్రీనివాస్ అమెరికా, మిడిల్ ఈస్ట్ లోని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్ట్ తో సహా మిగతా దేశాలు, హాంగ్ కాంగ్ వంటి దేశాలు పర్యటించి తన సంస్థల తరుపున ప్రాతినిధ్యం వహించారు. ఈ పర్యటనలలో విశేష అనుభవాన్ని గడించారు. శ్రీనివాస్ తల్లి తరుపున తాతయ్య అయిన అప్పికొండ సత్యం నాయుడు 1962-82 మధ్య కాలంలో సాలూరు సమితి అధ్యక్షుడుగా సేవలు అందించారు.ఈ యన కుటుంబ సభ్యులుసేవలజితో మంచి గుర్తింపు లభించింది.శ్రీనివాస్ వృత్తి పనిలో భాగంగా అనేక దేశాలు తిరిగినా పుట్టి పెరిగిన ప్రాంతం అభివృద్ధి గురించి తాపత్రయపడే వ్యక్తిత్వం. సహజంగా రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయనకు రాజకీయాలపైనా, స్థానిక సమస్యలు, వాటి పరిష్కార అంశాలపైనా అవగాహన మెండు.ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా ఏళ్లుగా ప్రజాసేవలో నిమగ్నమయిన ఆయన దాతృత్వం యువతలో మంచి గుర్తింపు ఇచ్చింది. రోటరీ క్లబ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన శ్రీనివాస్ అనేక రక్తదాన శిబిరాల స్వచ్ఛంద నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో 26 వరకూ తాగునీటి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు గాను నిధులను సమకూర్చడంలో ఫలితాలను సాధించారు. గజపతినగరం నియోజకవర్గంతో సహా విజయనగరం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, క్రీడా, సాంస్కృతిక, సేవాకార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తూ గ్రామాల వికాసానికి కృషి చేస్తూ వచ్చారు.శ్రీనివాస్ వివిధ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగ నైపుణ్యం తన పుట్టిన ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలకు విస్తరించేందుకు దోహదపడింది. హెూటళ్ళ రంగంలో విజయనగరం జిల్లాలో హెూటల్ కొండపల్లి గ్రాండ్, విహార రెంటల్ గెస్ట్ హౌస్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ లో భాగంగా రాధాకృష్ణ ఆగ్రో ఫుడ్స్, రాధాకృష్ణ మోడర్న్ రైస్ మిల్స్ ను స్థాపించారు. రియల్ ఎస్టేట్ రంగంలో విహాన్ నిర్మాణ సంస్థ ద్వారా విజయనగరం, సాలూరు ప్రాంతాల్లో లక్షకు పైగా చదరపు అడుగుల్లో ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారు. వృత్తి, సేవ, వాణిజ్యం, రాజకీయం, ఇలా ఏ రంగంలో అయినా యువతకు ఉపాధి అవకా శాలు కల్పించాలని..గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో రాజకీయప్రవేశం చేశారు. ఆవిధంగా పనిచేస్తున్నట్టు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.

### వాడవాడలా కూటమి

## విజయోత్సవ సంబరాలు



**దేవరాపల్లి, జూన్ 12, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వేళ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలోని పలు గ్రామాల్లో కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. టిడిపి అభిమానులు కార్యకర్తలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దేవరాపల్లి గ్రామంలో మహిళ తెలుగుదేశం పార్టీ నాయకురాలు జాన దేవుడమ్మ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలను నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కూటమి శ్రేణులు పండుగ వాతావరణం లో సంబరాలు జరుపుకున్నారు. ఎం.అలమండలో మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు, వేచలం లో ఎంపీటీసీ శ్రీ లక్ష్మి బలరాం, రైవాడ లో నానాజీ అదేవిధంగా అన్ని గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

### బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా

## ఇంటి ఇంటికి న్యాయ సేవలు




**కోటబొమ్మాళి, జూన్ 12, మేజర్‌న్యూస్:** బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగ కొత్తపేట గ్రామం వద్ద షాపులు మరియు హెూటల్స్ లో ఇంటి ఇంటికి న్యాయసేవలు కార్యక్రమం ను మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు - జూనియర్ సివిల్ జడ్జ్, సూచనలపై నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధీ దుకాణాలు , హెూటల్స్ కు వెళ్లి ఎక్కడ 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టరాదని తెలిపారు . ఎక్కడ బాలకార్మికులు లేరు అని కూడా తెలుసుకున్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడికి వెళ్లి చదువు అభ్యసించి, వారి భవిష్యత్తు కు చక్కటి మార్గాలు వేసుకోవాలని , పిల్లల తల్లిదండ్రులు పేదరికం లేదా ఇతర కారణాల వాళ్ళ పిల్లలను పనిలో పెట్టరాదని, బడి ఈడు పిల్లలను పాఠశాలకు మాత్రేమే పంపాలని సూచించారు . ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బమ్మిడి నారాయణ రావు ,కార్యదర్శి యూ. తిరుమల రావు ,సభ్యులు వెలమల అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాది వై. లక్ష్మణ రావు , పోలీస్ కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గంలో కొప్పలవెలమలకు చోటేది

### రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు అసంతృప్తి



**కే కోటపాడు, జూన్ 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే అత్యదిక జనాభా గల కొప్పలవెలమ కులస్తులకు చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో చోటు లభించకపోవడం పట్ల సర్వత్రా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఈ మేరకు రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లగుడు గోవిందరావు బుదవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పోలినాటి వెలమ కులస్తులైన కింజరాపు కుటుంబంలో రామ్మోహన్ నాయుడు , అచ్చంనాయుడులకు కేంద్ర రాష్ట్ర మంత్రి వర్గాలలో రెండు మంత్రి పదవులు కట్టబెట్టడం హర్షణీయమే అయినప్పటికీ ఉత్తరాంధ్ర జిల్లాల్లో సుమారు 30లక్షల జనాభా గల కొప్పల వెలమలకు మొండి చేయి చూపడం తగదన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యారాయణమూర్తి, టీడీడీ పాలకవర్గం మాజీ సభ్యురాలు కోళ్ల లలితకుమారిలలో ఒకరికైనా మంత్రి పదవి కేటాయించక పోవడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు .వైసీపీ ప్రభుత్వం హయాంలో శ్రీకాకుళం జిల్లాలో పోలినాటి వెలమ కులస్తులైన ధర్మాన కృష్ణ దాస్ , ధర్మాన ప్రసాదరావులకు మంత్రి వర్గంలో చోటు కల్పించడమే కాకుండా కొప్పల వెలమ కులానికి చెందిన బూడి ముత్యాలనాయుడుకు కూడా ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి కొప్పలవెలమ కులానికి ఎంతో ప్రాధాన్యత కల్పించగా ఎన్డీయే కూటమి చేసిన అన్యాయాన్ని వెలమ సంక్షేమ సంఘం సోదరులు జీర్ణించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎస్ కోట నియోజకవర్గానికి చెందిన మహిళా నేత కోళ్ల లలితకుమారి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చరిత్రను పక్కన బెట్టి ఇతర కులాలకు చెందిన జూనియర్ ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం వంటి అనాలోచిత నిర్ణయాల వల్ల కొప్పలవెలమల్లో అసంతృప్తి సెగలు రగులుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు పునరాలోచన చేసి మంత్రి వర్గంలో కొప్పల వెలమ కులస్తులకు చోటు కల్పించాలని లేకుంటే భవిష్యత్తులో ప్రజా వ్యతిరేకత తప్పదని రాష్ట్ర కొప్పల సంక్షేమ సంఘం సోదరులు హెచ్చరిస్తున్నారనీ ఆయన స్పష్టం చేశారు. కాగా బుదవారం ఆయన పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.